teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ...
తెలుగు దిన పత్రిక

## మేడారం మినీ జాతర తేదీలు ఖరారు

ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు జరగనున్న జాతర



.. వివరాలు 2లో

ములుగు | సంపుటి : 03 | సంచిక : 181 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 27 అక్టోబర్ 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



## దీపావళి తర్వాత రైతులకు రుణమాఫీ చేస్తాం

రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క)

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన ప్రధాన హామీల్లో రుణ మాఫీ ఒకటి. అన్నదాతలకు రూ.2 లక్షల వరకు రుణ మాఫీ

మిగతా 2 లో

TS CPGET

## టీజీ సీపీగెట్ ఫైనల్ ఫేజ్ ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల

రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క)

.. వివరాలు 2లో

# రాష్ట్ర వ్యాప్తంగా కానిస్టేబుల్ల నిరసనలు

ఒకే పోలీసు విధానం అమలుకు డిమాండ్

కానిస్టేబుళ్ల భార్యల ఉద్యమానికి అనూహ్యమైన మద్దతు

ఉద్ధృతమైన తెలంగాణ స్పెషల్ పోలీసుల ఆందోళన

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణ వ్యాప్తంగా ఒకే పోలీసు విధానం అమలు చేయాలని డిమాండ్ ఊపందుకుంది. ఏకంగా కానిస్టేబుళ్లే రోడ్లపైకి వచ్చి ధర్నా చేశారు. నలుగురు కానిస్టేబుళ్ల భార్యల ధర్నాతో మొదలైన ఉద్యమానికి అనూహ్యమైన మద్దతు వస్తోంది. నల్గొండ రూరల్ ఎస్సై సైదా బాబుపై కానిస్టేబుళ్లు

మిగతా 2 లో








## త్వరలో ప్రారంభంకానున్న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

రాష్ట్ర పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి వెల్లడి

హైదరాబాద్, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో అతి త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ ప్రారంభం కానుందని రాష్ట్ర పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇందు కోసం లబ్ధిదారులను ప్రత్యేక పద్ధతిలో ఎంపిక చేయనున్నట్లు తెలిపారు మంత్రి. లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను రూపొందించినట్లు వెల్లడించారు. ఈ యాప్ ద్వారా లబ్ధిదారుల ఎంపిక ఎంతో పారదర్శకంగా సాగనుందని, ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పారు. ఈ యాప్‌ను శనివారం మంత్రి సచివాలయంలో పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. యాప్‌లో ఒకటి రెండు మార్పులు చేయాలని ఆయన చెప్పారు. ఆ మార్పులను పూర్తి చేసి వచ్చే వారం దీనిని లాంచ్ చేస్తామని

మిగతా 2 లో




## ఇంటి వద్దకే టీజీఎస్‌ఆర్టీసీ కార్గో సేవలు

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): ఇంటి వద్దకే టీజీఎస్‌ఆర్టీసీ కార్గో సేవలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్‌లో పైలట్ ప్రాజెక్ట్‌గా పార్శిళ్ల హోం డెలివరీని రేపటి నుంచి (అక్టోబర్ 27, 2024) ప్రారంభించనున్నట్లు చెప్పారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా

## కాళేశ్వరం కమిషన్ బహిరంగ విచారణకు చీఫ్ ఇంజనీర్

బ్యారేజీల టెండర్లపై జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణ

విచారణలో మూడుసార్లు మాజీ మంత్రి హరీష్ రావు పేరు

హైదరాబాద్, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం కమిషన్ బహిరంగ విచారణకు చీఫ్ ఇంజనీర్ సుధాకర్ రెడ్డి శనివారం హాజరయ్యారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల టెండర్లపై

మిగతా 2 లో





## రిజర్వాయర్లలోని నీటి నిల్వలను చెక్ చేయాలి

ఉన్నతాధికారులతో మంత్రి సీతక్క రివ్యూ

హైదరాబాద్, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): ప్రతి ఐదు, ఆరు నియోజకవర్గాలను ఒక యూనిట్‌గా పరిగణించి రిజర్వాయర్లలోని నీటి నిల్వలను ఎప్పటికప్పుడు చెక్ చేయాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు. శనివారం ఆమె సచివాలయంలో ఉన్నతాధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాగు నీటి సరఫరాలో ఎక్కడా సమస్యలు రాకుండా ముందస్తు

మిగతా 2 లో

## దీపావళి పండుగ వేళ ఉద్యోగులకు గుడ్ న్యూస్

రెండు డీఏల విడుదలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): దీపావళి పండుగ వేళ గవర్నమెంట్ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పెండింగ్‌లో ఉన్న రెండు డీఏల (కరువు భత్యం) విడుదలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం (అక్టోబర్ 26) సచివాలయంలో

మిగతా 2 లో



## యువతలో నైపుణ్యం పెంచడమే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ

హైదరాబాద్, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణ యువతను ప్రపంచంలోనే అత్యుత్తమ నైపుణ్యం కలిగిన వారిగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ భవన నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వానికి మెఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీకి మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి

మిగతా 2 లో

## కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు

సమ్మక్క సారలమ్మ వర్సిటీకి భూ కేటాయింపుకు నిర్ణయం

సన్న బియ్యానికి రూ.500 బోనస్ ఇచ్చేందుకు ఆమోదం



02



## ఎక్స్ వేదికగా కేటీర్ ట్వీట్ వైరల్

మళ్లీ ఉద్యమం నాటి పరిస్థితులచ్చాయంటూ పోస్ట్

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది. తెలంగాణలో

మిగతా 2 లో



## ఐఏఎస్ అమోయ్ కుమార్‌కు బిగుస్తోన్న ఉచ్చు

ఈడీకి అమోయ్ కుమార్‌పై మరో ఫిర్యాదు

.. వివరాలు 2లో

# రాష్ట్ర వ్యాప్తంగా కానిస్టేబుళ్ల నిరసనలు





మొదటి పేజీ తరువాయి

తిరుగుబాటు చేశారు. ఆయన వెళ్లిపోయే వరకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నాలుగు రోజుల క్రితం కొంతమంది టీజీఎస్పీ కానిస్టేబుళ్ల భార్యలు ధర్నా చేశారు. సెలవులు ఇవ్వడం లేదని ఆందోళన బాటపట్టారు. అందులో కానిస్టేబుళ్ల హస్తం ఉందని ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. దీంతో తెలంగాణ స్పెషల్ పోలీస్లు ఆందోళనను ఉద్ధృతమైంది. టీజీఎస్పీలతో వెట్టిచాకిరి చేయిస్తూ కనీస సెలవులు ఇవ్వకుండా కుటుంబాలకు దూరం చేస్తున్నారని నిన్నటి దాకా కుటుంబం ఆందోళన చేసింది. నేడు ప్రత్యక్షంగా పోలీసులే నిరసనకు దిగారు. తెలంగాణలో వివాదాస్పదమవుతున్న కానిస్టేబుళ్ల సస్పెన్షన్ వ్యవహారం మరో మలుపు తిరిగింది. ప్రభుత్వం స్పందించి వ్యవహారాన్ని కూల్ చేసింది. కానిస్టేబుళ్ల ఫ్యామిలీ మెంబర్స్ ధర్నాపై నల్గొండ రూరల్ ఎస్సై సైదా బాబు చేసిన కామెంట్స్ కాకా రేపాయి. సైదా బాబు చేసిన కామెంట్స్కు వ్యతిరేకంగా నల్గొండ జిల్లా అన్నేపర్తి 12వ బెటాలియన్ కానిస్టేబుళ్లు ఆందోళన బాటపట్టారు. బెటాలియన్ లో బందోబస్తు కోసం వెళ్లిన సైదా బాబుపై మండిపడ్డారు. సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. గో బ్యాక్ అంటూ ఆయన వెళ్లిపోయే వరకు గుంపుగా వచ్చారు. కానిస్టేబుళ్లంతా గుంపుగా వస్తుండటంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారుతుందని గ్రహించిన ఎస్సై అక్కడి నుంచి వెళ్లిపోయారు. కారు వైపుగా కానిస్టేబుళ్లు వచ్చే లోపు వెళ్లిపోయారు. అయిన ఒకరిద్దరు కానిస్టేబుళ్లు కారుపై చేతులతో బలంగా కొట్టారు. అక్కడే ఉన్న ఉన్నతాధికారులు వారిని వారించారు. నల్గొండలో మొదలైన వివాదం కరీంనగర్, వరంగల్లో ఇలా రాష్ట్రవ్యాప్తమైంది. తమకు జరుగుతున్న సమస్యలు చెప్పుకుంటే ఎందుకు సస్పెండ్ చేశారని ప్రశ్నించారు. ఇది మరింత వివాదం కాకుండా ఉండేందుకు ఉన్నతాధికారులు కానిస్టేబుళ్లపై విధించిన సస్పెన్షు ఎత్తివేశారు. కానిస్టేబుళ్ల ఫ్యామిలీ మెంబర్ ధర్నా చేయడంపై ఎస్సై సైదా బాబు చేసిన కామెంట్స్ తాజా వివాదానికి కారణమయ్యాయి. ఈ వివాదంపై కానిస్టేబుళ్ల భార్యలతో మాట్లాడుతూ అసలు టీజీఎస్పీ కానిస్టేబుళ్లను ఎవరూ పెళ్లి చేసుకోవాలని అన్నారంటూ చెబుతున్నారు. ఇదే అంశంపై కానిస్టేబుల్ ఎస్సైను నిలదీశారు. ఆయన నుంచి సరైన సమాధానం రాకపోవడంతోవ్యతిరేకంగా నినాదాలు చేశారు. అసభ్యకరంగా మాట్లాడిన ఎస్సైను సస్పెండ్ చేయాలని కానిస్టేబుళ్లు డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు దీనిపై స్పందించాలని కానిస్టేబుళ్లు నినాదాలు చేశారు. సెలవులపై మొదలైన వివాదం ఇప్పుడు ఇలా మరో టర్న్ తీసుకోవడం వైరల్గా మారుతోంది. ఈ ఘటనతో రాష్ట్రవ్యాప్తంగా కూడా పోలీసులు రోడ్లపైకి వచ్చారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఒకే పోలీసు విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇలా పోలీసులే ధర్నాలు చేయడం ఏంటని తెలంగాణలో ప్రభుత్వం ఉందా లేదా అంటూ ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. సోషల్ మీడియా వేదికగా విమర్శలు బాంబులు పేలుస్తున్నాయి. కేటీఆర్ ఈ విజువల్స్ను సోషల్ మీడియాలో షేర్ చేశారు. పరిస్థితి చూస్తుంటే తెలంగాణలో ప్రతిపక్షానికి మరో కొత్త అస్త్రం దొరికినట్టే అయింది.

## దీపావళి తర్వాత రైతులకు రుణమాఫీ చేస్తాం

మొదటి పేజీ తరువాయి

చేస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆగస్ట్ 15లో రుణ మాఫీ పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. చెప్పినట్లుగానే మూడు దశల్లో రుణ మాఫీ చేశారు. మొదటి దఫాలో రూ.లక్ష వరకు రుణ మాఫీ చేయగా రెండో దశలో రూ.1.5 లక్షల వరకు మాఫీ చేశారు. ఇక మూడో దశలో రూ.2 లక్షల రుణ మాఫీ చేశారు. అయితే అందరికీ రుణ మాఫీ చేయలేదు. దీనిపై రైతులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. అందరికి రుణ మాఫీ చేయాలని బీజేపీ, బీఆర్ఎస్ డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం మాత్రం టెక్నికల్ సమస్య, కుటుంబ నిర్ధారణ చేయాలని కాలం వెళ్లదీస్తుంది. దీంతో బీఆర్ఎస్ రుణ మాఫీ పూర్తి చేయాలని చలో ప్రజా భవన్ కు పిలుపునిచ్చింది. బీజేపీ రైతు హామీల సాధన దీక్ష చేసింది. దీంతో ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. అంతే కాదు కాంగ్రెస్ ఎమ్మెల్యేల వెళ్లిన చోట రుణ మాఫీపై వారిని నిలదీస్తున్నారు. కొందరికి మాఫీ చేసి మరికొందరు మాఫీ చేయకపోవడంతో అన్నదాతలు ఆగ్రహంగా ఉన్నారు. దీనికి తోడు రైతు భరోసా కూడా విడుదల చేయలేదు. దీంతో రైతుల్లో ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రుణ మాఫీపై తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడారు. దసరా లోగా అని చెప్పారు. దీపావళి లోగా అని చెప్పారు. ఇప్పుడు డిసెంబర్ లోగా అని చెబుతున్నారు. దీంతో రైతులు అయోమయోయంలో ఉన్నారు. రుణ మాఫీపై తాజాగా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క స్పందించారు. దీపావళి తర్వాత మరో 4 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడెం మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపన చేసిన ఆమె.. రెండు మూడు నెలల్లో 25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. మిగతా వారికి దీపావళి పండగ తర్వాత రుణమాఫీ చేస్తామని చెప్పారు. అయితే ఇదైనా పక్కానా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. దీపావళి తర్వాత అంటే ఎప్పుడు.. నవంబర్ లోగానా లేక డిసెంబర్ లోగానా అని నిలదీస్తున్నారు.

## టీజీ సీపీగెట్ ఫైనల్ ఫేజ్ ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలలో పీజీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన టీజీ సీపీగెట్ - 2024 ఫైనల్ ఫేజ్ ప్రవేశాలతో పాటు ఎంఈడీ, ఎంపీఈడీ కోర్సుల ఫస్ట్ ఫేజ్ ప్రవేశాలకు షెడ్యూల్ను విడుదల చేసినట్లు సీపీగెట్ ఇంచార్జి కన్వీనర్ ప్రొఫెసర్ జలపతి తెలిపారు. ఆన్లైన్ సర్టిఫికెట్ వెరిఫికేషన్కు అభ్యర్థులు ఈ నెల 28వ తేదీ నుంచి వచ్చే నెల 1వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. 1వ తేదీన వెరిఫికేషన్ వివరాలను వెల్లడిస్తామన్నారు. 1వ తేదీ నుంచి 4వ తేదీ వరకు వెబ్ఆప్షన్లను ఎంపిక చేసుకోవాలని, 4వ తేదీన ఎడిట్ చేసుకోవచ్చన్నారు. సీట్ల కేటాయింపు జాబితాను 8వ తేదీన విడుదల చేస్తామని, అభ్యర్థులు తమకు కేటాయించిన కళాశాలలో 12వ తేదీలోగా రిపోర్టు చేయాల్సి ఉంటుందని వివరించారు. ఇతర వివరాలకు అభ్యర్థులు తమ వెబ్సైట్లో చూసుకోవాలని సూచించారు.

## దీపావళి పండుగ వేళ ఉద్యోగులకు గుడ్ న్యూస్

మొదటి పేజీ తరువాయి

జరిగిన మంత్రి వర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఒక డీఏ వచ్చే నెల వేతనంతో మరో డీఏ మార్చిలో ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించింది. పండుగ వేళ పెండింగ్లో ఉన్న రెండు డీఏ విడుదలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డీఏల విడుదలతో పాటు ఈ భేటీలో కేబినెట్ మరికొన్ని కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది. ములుగులో సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీకి ఎకరా రూ.250 చొప్పున 211 ఎకరాల భూమి కేటాయింపు, ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్ భూమి బదలాయింపుకు మంత్రి మండలి ఒకే చెప్పింది. దీంతో పాటుగా ఏటూరునాగారాన్ని రెవెన్యూ డివిజన్ చేస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది. దీంతో ఏటూర్ నాగారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు బాణా సంచాలు కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు.

## ఐఏఎస్ అమోయ్కుమార్కు బిగుస్తోంన్న ఉచ్చు

హైదరాబాద్, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా మాజీ కలెక్టర్, ఐఏఎస్ అమోయ్ కుమార్కు ఉచ్చు బిగుస్తోంది. గత బీఆర్ఎస్ సర్కార్ హయాంలో ప్రభుత్వ భూములను తక్కువ ధరలకు ప్రైవేట్ వ్యక్తులకు కట్టాబెట్టారని తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న అమోయ్ కుమార్ను మూడు రోజుల పాటు ఈడీ ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగానే ఐఏఎస్ అమోయ్ కుమార్పై ఈడీకి మరో ఫిర్యాదు అందింది. హైదరాబాద్లోని శంకర్ హిల్స్ ప్లాట్స్ పర్చేజర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు అమోయ్ కుమార్పై శనివారం (అక్టోబర్ 26) ఈడీ అధికారులకు కంప్లైంట్ చేశారు. 1983లో రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం వట్టి నాగులపల్లిలోని 460 ఎకరాల్లో 3,333 ప్లాట్లను కొనుగోలు చేశామని అసోసియేషన్ నాయకులు లక్ష్మీ కుమారి, కృష్ణారెడ్డిలు తెలిపారు. ఇందులో 3,228 మంది ఓనర్లను ప్లాట్ల దగ్గరికి వెళ్లనీయకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దల అండతో వ్యవసాయ భూమిగా చిత్రీకరించి విద్యుత్ పర్మిషన్ తీసుకొని కబ్జా చేశారని ఆరోపించారు. తమ పేరుపై ఉన్న స్థలాలను ఫీనిక్స్, శ్రీనిధి కంపెనీలకు కట్టబెట్టారని.. అప్పటి మంత్రి కేటీఆర్ ప్రోద్భలంతోనే కలెక్టర్ అమోయ్ కుమార్ స్థలాల బదలాయింపు చేశారని ఫిర్యాదులో తీవ్ర ఆరోపణలు చేశారు. వేల కోట్లు విలువ చేసే తమ ప్లాట్లను తిరిగి తమకు ఇప్పించాలని అవినీతికి పాల్పడిన ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్పై చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఇంటి వద్దకే టీజీఎస్ఆర్టీసీ కార్గో సేవలు

మొదటి పేజీ తరువాయి

హోం డెలివరీ సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి వెల్లడించారు. ప్రత్యామ్నయ ఆదాయాన్ని పెంచుకునేందుకు గాను లాజిస్టిక్స్(కార్గో) సేవలను టీజీఎస్ఆర్టీసీ మరింతగా విస్తరిస్తోందని, అందులో భాగంగానే రాజధాని హైదరాబాద్లో వేగవంతమైన సేవలను అందించేందుకు హోం డెలివరీ సౌకర్యాన్ని తీసుకొస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం (ఈ నెల 27) నుంచి హైదరాబాద్లోని 31 ప్రాంతాల నుంచి హోం డెలివరీ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ సెంటర్స్ నుంచి హైదరాబాద్లో ఎక్కడికైనా హోం డెలివరీ చేయవచ్చని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇంటి నుంచి ఇంటి వరకు సేవలు అందించేలా లాజిస్టిక్స్ విభాగాన్ని టీజీఎస్ఆర్టీసీ అభివృద్ధి చేస్తోందని తెలిపారు. హైదరాబాద్ నగర ప్రజలు హోం డెలివరీ సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

## మేడారం మినీ జాతర తేదీలు ఖరారు

ములుగు జిల్లా, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో వచ్చే ఏడాది 2025లో జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ మినీ జాతర (మండె మెలిగే పండగ) తేదీలను శనివారం అమ్మవార్ల పూజారులు ఖరారు చేశారు. పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజుల పూజారులు అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఆదివాసీ సంస్కృతీ సంప్రదాయాల ప్రకారం మినీ జాతర తేదీలపై పెద్దలతో కలిసి చర్చించారు. వచ్చే ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు నాలుగు రోజులు పాటు మినీ జాతరను నిర్వహించేందుకు నిర్ణయించారు. మినీ జాతర (మండెమెలిగే పండగ) ను పురస్కరించుకొని అమ్మవార్లను గద్దెలపైకి తీసుకురావడం మినహా మహాజాతరలో నిర్వహించినట్లుగానే పూజాకార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో పూజారులు కొక్కెర కృష్ణయ్య, భోజారావు, కాక సారయ్య, కిరణ్, రమేశ్, అరుణ్కుమార్, అమృతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వాయర్లలోని నీటి నిల్వలను చెక్ చేయాలి

మొదటి పేజీ తరువాయి

జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శుద్ధి చేసిన నీరే సరఫరా అయ్యేలా చూడాలన్నారు. ఇక చాలా గ్రామాల్లో మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నా, ప్రజలు బోర్లు, ఆర్వో ప్లాంట్లను కోరుతున్నారని మంత్రి గుర్తు చేశారు. వేల కోట్లు ఖర్చు పెట్టిన తర్వాత మళ్లీ బోర్లు, ఆర్వో ప్లాంట్ల మీద ప్రజలు డిపెండ్ అవ్వాల్సిన పరిస్థితులు రావడం బాధాకరమన్నారు. ఆ విధానం పోయేలా మిషన్ భగీరథ సిబ్బంది పని చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. మిషన్ భగీరథ నీళ్లపై ప్రజలకు నమ్మకం కలిగించాలన్నారు. ప్రతి గృహానికి నల్లా నీరు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. మిషన్ భగీరథ ట్యాంకులను తరచు శుభ్ర పరచాలని సీతక్క పేర్కొన్నారు. మిషన్ భాగీరథ పైప్ లైన్ల లీకేజీని అరికట్టాలని సీతక్క సూచించారు. తాగు నీటి సరఫరాపై అన్ని గ్రామాల నుంచి నెలవారీగా నివేదికలు తెప్పించాలని పేర్కొన్నారు. నీటి సరఫరాలో సమస్య తలెత్తుతున్న ఉట్నూర్ వంటి ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని డిప్యూట్ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఏ చిన్న సమస్య తలెత్తినా పై అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. పని క్యాలెండర్ను రూపొందించాలన్నారు. ప్రతి ఏఈ చేతిలో యాక్షన్ ప్లాన్ ఉండాలన్నారు. ఆయా గ్రామాల్లో చిన్న సమస్యతో మిషన్ భగీరథ నీళ్లు రాక పోతే ఆల్టర్నేట్ సోర్సు సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. త్వరలోనే నీటి పంపిణీ ఫిర్యాదులపై టోల్ ఫ్రీని అందుబాటులోకి తీసుకువస్తామని సీతక్క తెలిపారు.

## యువతలో నైపుణ్యం పెంచడమే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ

మొదటి పేజీ తరువాయి

భట్టి విక్రమార్క గారు, ఇతర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు సమక్షంలో ఈ ఒప్పందం కుదిరింది. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ మెఘా కంపెనీ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. అంతకుముందు ముఖ్యమంత్రి మెఘా ఎండీ కృష్ణారెడ్డి నేతృత్వంలో ఆ కంపెనీ ప్రతినిధుల బృందం సంప్రదింపులు జరిపారు. స్కిల్స్ వర్సిటీలో అధునాతన మౌలిక సదుపాయాలతో కూడిన యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణానికి మెఘా కంపెనీ తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ నిధుల నుంచి రూ. 200 కోట్లు కేటాయించింది. ఈ క్యాంపస్లో అకడమిక్ బిల్డింగ్, వర్క్ షాపులు, తరగతి గదులతో పాటు హాస్టల్ బిల్డింగ్స్ నిర్మిస్తామని పీవీ కృష్ణారెడ్డి తెలిపారు. సీఎస్ఆర్ నిధులతో ఈ క్యాంపస్ నిర్మాణానికి ముందుకు వచ్చినందుకు ముఖ్యమంత్రి మెఘా కంపెనీకి అభినందనలు తెలిపారు. ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని చెప్పారు. హైదరాబాద్ శివారు కందుకూరు మండలంలో మీర్ఖాన్పేట సమీపంలో 57 ఎకరాల విస్తీర్ణంలో ప్రపంచ శ్రేణి నిర్మాణానికి గత ఆగస్టులోనే ముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. ఇప్పటికే ఆర్కిటెక్ట్ నిపుణులతో తయారు చేయించిన యూనివర్సిటీ భవన నిర్మాణ నమూనాలను, డిజైన్లను నేటి సమావేశంలో ప్రదర్శించారు. వారం రోజుల్లోగా భవన డిజైన్లకు తుది రూపు ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. డిజైన్లకు తుది రూపం ఇచ్చి నవంబర్ 8వ తేదీన యూనివర్సిటీ నిర్మాణ పనులు ప్రారంభిస్తారు.

## కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు

హైదరాబాద్, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో పలు అంశాలపై చర్చించారు. అనంతరం పలు నిర్ణయాలకు మంత్రులు ఆమోదం తెలిపారు. ములుగులో సమ్మక్క - సారలమ్మ వర్సిటీకి తక్కువ ధరకే భూములు కేటాయించాలని నిర్ణయించారు. మద్నూర్ మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేసేందుకు ఆమోదం తెలిపారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల పరిధి పెంపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఏటూరు నాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటును ఆమోదించారు. సన్న బియ్యానికి రూ.500 బోనస్ ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రేరాలో 54 ఉద్యోగాలు భర్తీ చేసేందుకు టీజీపీఎస్సీకి ఆదేశాలు ఇస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్ భూమి బదలాయింపునకు కేబినెట్ భేటీలో మంత్రులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

## త్వరలో ప్రారంభంకానున్న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

మొదటి పేజీ తరువాయి

ప్రకటించారు మంత్రి పొంగులేటి. కొద్ది రోజుల్లోనే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తాం. ఇందుకు చేయాల్సిన అన్ని ఏర్పాటు తుదిదశకు చేరాయి. గ్రామాణ ప్రాంతాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని యాప్లో తెలుగు వెర్షన్ ఉండేలా చూడాలని అధికారులకు సూచించాం. లబ్ధిదారుల ఎంపి నుంచి వారికి ఇళ్లు కేటాయించే వరకు అన్ని దశల్లో వీలైనంత వరకు సాంకేతికతను వినియోగించుకోవాలి. పేదవారికి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం" అని ఆయన వెల్లడించారు. ఇదిలా ఉంటే ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కోసం ప్రత్యేక కమిటీలను కూడా ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం.

### ఇదిరమ్మ ఇళ్ల కమిటీలు

సొంత ఇల్లు లేని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం కింద 4.5 లక్షల రూపాయలను ఇస్తున్నట్లు ప్రకటించింది. ఈ పథకం కింద లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు గ్రామ, మున్సిపల్ వార్డు స్థాయిలో స్థానికులతో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తూ తెలంగాణ రవాణ, రోడ్డు, భవనాల శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

- గ్రామ స్థాయిలో సర్పంచ్ లేదా గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఛైర్మన్ గా సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల నుంచి ఇద్దరు మహిళలు, మరో ముగ్గురు మహిళలు, అందులో ఒకరు బీసీ, ఎస్సీ, ఎస్టీలకు చెందిన స్థానికులు సభ్యులుగా, పంచాయతీ కార్యదర్శి కన్వీనరుగా ఇందిరమ్మ కమిటీని ఏర్పాటు చేయాలని జీఓ విడుదల చేశారు.
- మున్సిపల్ వార్డు స్థాయిలో వార్డు కౌన్సిలర్ లేదా కార్పొరేటర్ ఛైర్మన్ గా సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల నుంచి ఇద్దరు మహిళలు, మరో ముగ్గురు మహిళలు, అందులో ఒకరు బీసీ, ఎస్సీ, ఎస్టీలకు చెందిన స్థానికులు సభ్యులుగా, వార్డు ఆఫీసర్ కన్వీనరుగా ఇందిరమ్మ కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం కలెక్టర్లను ఆదేశించింది. ఇందిరమ్మ కమిటీలు ఇందిరమ్మ ఇళ్ల పథకంపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి అర్హులను ఎంపిక చేసి ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం కోరింది. ఇళ్ల నిర్మాణానికి డబ్బును లబ్ధిదారుడికే అందించాలని ప్రభుత్వం కోరింది. ఇందిరమ్మ కమిటీ ఈ పథకంపై సోషల్ ఆడిట్ చేయాలని సూచించింది. అనర్హులకు ఇళ్లను మంజూరు చేస్తే ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లకు ఫిర్యాదు చేయవచ్చని ప్రభుత్వం జీఓలో పేర్కొంది.

## కాళేశ్వరం కమిషన్ బహిరంగ విచారణకు చీఫ్ ఇంజనీర్



మొదటి పేజీ తరువాయి

జస్టిస్ ఘోష్ కమిషన్ ఆయన్ను విచారించింది. విచారణలో భాగంగా మాజీ జలవనరులశాఖ మంత్రి హరీష్ రావు పేరును సుధాకర్ రెడ్డి మూడుసార్లు ప్రస్తావించారు. ప్రాజెక్టు కోసం చేసిన టెస్టుల రిపోర్టులను వ్యాప్కోస్ సంస్థకు ఇవ్వనని ఎవరు ఆదేశించారని కమిషన్ ప్రశ్నించగా ఆ సమయంలో హరీష్ రావు ఇరిగేషన్ మంత్రిగా ఉన్నారని, ఆయనే ఆదేశించారని తెలిపారు. కాళేశ్వరం కార్పొరేషన్ పెట్టింది అప్పటి ఇరిగేషన్ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలోనేనని పేర్కొన్నారు.

**కమిషన్ విచారణ:**

కమిషన్: కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్ పేరుతో 40 వేల కోట్ల నుంచి 127 వేల కోట్లకు పెంచారు. ఇన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసింది కేవలం అదనంగా రెండు లక్షల ఎకరాల కోసమా..

సుధాకర్ రెడ్డి: డీపీఆర్ ప్రకారం కాఫర డ్యామ్కు డబ్బులు ఇచ్చాం.

కమిషన్: కాళేశ్వరం ప్రాజెక్టు డీపీఆర్ టెండర్ల ప్రాసెస్ జరిగిందా..

సుధాకర్ రెడ్డి: టెండరింగ్ ప్రాసెస్ జరగలేదు. నామినేషన్ ప్రాసెస్ ద్వారా వ్యాప్కోస్ సంస్థకు కాంట్రాక్టు అప్పగించారు.

కమిషన్: కాళేశ్వరం ప్రాజెక్టు టెండర్ ప్రాసెస్ ఎందుకు చేయలేదు చెయ్యొద్దు అని ఎవరు ఆదేశించారు.. కమిషన్: బ్యారేజీ పనులు పూర్తయినట్లు సర్టిఫికెట్ ఏ సమయంలో ఇస్తారు..సుధాకర్ రెడ్డి: దాదాపు 90 శాతం పనులు పూర్తయితే సబ్ స్టాన్షల్ సర్టిఫికేట్ విడుదల చేస్తారు.

కమిషన్: పనులు పూర్తయినట్లు సర్టిఫికెట్ ఇచ్చేముందు ఫీల్డ్ విజిట్ లేదా డాక్యుమెంట్స్ చెక్ చేశారా..

కమిషన్: ఫీల్డ్ విసిట్, డాక్యుమెంట్స్ చెక్ చేయకుండా పనులు పూర్తయినట్లు సర్టిఫికెట్ ఎలా ఇస్తారు.

కమిషన్: 42.2%ఎ% క్లాజ్ ఉపయోగించి సర్టిఫికెట్ను రిజెక్ట్ చేసే అర్హత ఉన్నప్పటికీ ఎందుకు ఆపలేదు..

కమిషన్: సర్టిఫికెట్ ఇచ్చేముందు అసలు నిజాలు చూడకుండా ఎలా గుడ్డిగా సంతకాలు పెడుతారు..

కమిషన్: కాపర్ డ్యాం నిర్మాణం తొలగింపు కోసం అదనంగా ఖర్చు చేసే నిధులు ప్రభుత్వా నికి నష్టమే కదా..

కమిషన్: మేడిగడ్డ అన్నారం సుందిల్ల ఫైనల్ బిల్లులు ఆలస్యం ఎందుకు అయ్యాయి..

సుధాకర్ రెడ్డి: అన్నారం సుందిల్ల ఫైనల్ బిల్లులను నిర్మాణ సంస్థలు ఇచ్చాయి,.మేడిగడ్డ బ్యారేజీ ఫైనల్ బిల్లులు ఇంకా సబ్మిట్ చేయలేదు.

కమిషన్: కాళేశ్వరం కార్పొరేషన్ ఎవరు పెట్టారు.. పెట్టమని ఎవరు ఆదేశించారు..

సుధాకర్ రెడ్డి: కాళేశ్వరం కార్పొరేషన్ ప్రభుత్వం పెట్టింది. అప్పటి ఇరిగేషన్ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో జరిగింది.

సుధాకర్ రెడ్డి: మేడిగడ్డ బ్యారేజీ కింద బొగ్గు గనుల ఆనవాళ్లు ఉన్నట్లు జోధాపూర్ యూనివర్సిటీ సర్దార్ కన్సల్టెన్సీ నివేదిక ఇచ్చింది.

కమిషన్: బ్యారేజీలలో నీళ్లు స్టోరేజ్ చేయొచ్చా చేస్తే ఎంత చేయొచ్చు..

సుధాకర్ రెడ్డి: మేడిగడ్డ బ్యారేజీలో 100 మీటర్ల లెవెల్ వరకు స్టోర్ చేయొచ్చు.

కమిషన్: చేసుకున్న అగ్రిమెంట్ కంటే ఎక్కువ నిధులు ఏజెన్సీకి పే చేస్తే అది ప్రభుత్వానికి నష్టమే కదా..

కమిషన్: డిజైన్లలో లోపాల వల్ల బ్యారేజీల వద్ద డ్యామేజ్ జరిగింది నిజమేనా..

సుధాకర్ రెడ్డి: మేడిగడ్డ బ్యారేజీ లోని బ్లాక్ లలో లెన్త్ అండ్ విడ్త్ డిజైన్ సరిగ్గా లేకపోవడం వల్లే డ్యామేజి జరిగింది.

## ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్ వైరల్

మొదటి పేజీ తరువాయి

మళ్లీ ఉద్యమం నాటి పరిస్థితులు నెలకొన్నాయంటూ పోస్ట్ చేశారు కేటీఆర్. మళ్లీ ప్రత్యర్థి కాంగ్రెస్సేనని.. ప్రజల పక్షాన నిలబడింది బీఆర్ఎస్సేనన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీతో రైతులను మోసం చేసిన అమానుషం, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయని దుర్మార్గం అంటూ విరుచుకుపడ్డారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాల జాతర అనే హామీకి పాతరేసి నిరుద్యోగుల ఆశలను చిదిమేసి, రోడ్డెక్కినా కనికరించడం లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో సకల జనుల సంక్షేమ తెలంగాణ నేడు కాంగ్రెస్ పాలనలో సంక్షోభం వైపు పయనం అంటూ కేటీఆర్ సెటైర్లు వేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే తెలంగాణ అగ్గి మండుతోందన్నారు. సర్కార్ విధానాలపై జనం తిరగబడుతున్నారన్నారు. తెలంగాణ దళం.. గళం ఎప్పటికీ బీఆర్ఎస్సేనని పేగులు తెగేదాకా ప్రజల కోసం కొట్లాడుతాం.. తెలంగాణను అవకాశవాదుల నుంచి కాపాడుకుంటామని తెలిపారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# కమ్ముతున్న వాయు కాలుష్యం

శీతాకాలం సమీపిస్తుండటంతో ఢిల్లీ, హర్యానా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు మళ్లీ వాయు కాలుష్యానికి స్వాగతం ఇస్తున్నాయి. గత నెల ప్రధాని కార్యాలయం ఈ రాష్ట్రాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించింది. ఢిల్లీలో వాయు నాణ్యత క్షీణించకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించింది. వాహనాల కాలుష్యంతోపాటు, రోడ్లు, నిర్మాణాల దుమ్ముధూళి, ఘనవ్యర్థాల నిర్వహణ ఇవన్నీ గత కొన్నేళ్లుగా వాయు కాలుష్యానికి దారి తీస్తున్నాయని చర్చించారు. పంజాబ్, హర్యానాల్లో పంట వ్యర్థాలను మండించడం పెద్ద సమస్యగా తయారైంది. అక్టోబర్, నవంబర్ నెలలో కాలుష్యంలో 40% ఈ పంట వ్యర్థాలే కారణమవుతున్నాయి. ఈ ఏడాది పంజాబ్‌లో 19.52 మిలియన్ టన్నులు, హర్యానాలో 8 మిలియన్ టన్నుల వరి వ్యర్థాలను దగ్ధం చేస్తారని అంచనా. అయితే ఈ రెండు రాష్ట్రాలూ ఈ ఏడాది పంట వ్యర్థాలను దగ్ధం చేయకుండా నివారిస్తామని హామీ ఇచ్చాయి. గత ఏడాది నవంబర్‌లో సుప్రీం కోర్టు ఈ పంట వ్యర్థాల కాలుష్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పంట వ్యర్థాలను దగ్ధం చేయకుండా పూర్తిగా నిలువరించాలని ఆదేశించింది. ఈ ఏడాది రాష్ట్రాల సంగతి ఎలా ఉన్నా కేంద్రం తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ వస్తోంది. 2023 పంటకోతల సీజన్‌లో పంజాబ్‌లో పంట వ్యర్థాల దగ్ధం సంఘటనలు 2022 తో పోలిస్తే 59% తగ్గాయి. అలాగే హర్యానాలో 2023లో 40% తగ్గాయి. కానీ ఉత్తరప్రదేశ్‌లో మాత్రం పంటవ్యర్థాల దగ్ధం సంఘటనలు 30% పెరగడం గమనార్హం. ఈ సమస్య నివారణకు ఆర్థిక రాయితీలు కల్పించడం, ఇతర చర్యలు తీసుకోవడం తప్పనిసరి. పంట వ్యర్థాలను 11.5 మిలియన్ టన్నుల వరకు దగ్ధం చేయకుండా పొలాల్లోనే వాటిని వినియోగించడం, మిగతా వ్యర్థాలను బయటకు తరలించడం చేస్తామని పంజాబ్ పేర్కొంది.

దీంతో పాటు 2 మిలియన్ టన్నుల వరిగడ్డి వ్యర్థాలను ఎన్‌సిఆర్ రీజియన్‌లోని థర్మల్ పవర్ ప్లాంట్లలో మండించడానికి వినియోగిస్తున్నారు. అంటే వరిగడ్డి వ్యర్థాలను గుళికలుగా తయారు చేసి కార్బన్ వనరుగా వినియోగిస్తుంటారు. అయితే దీనికి కావలసిన యంత్రాలు రైతులకు అందుబాటులో లేవు. విద్యుత్ ప్లాంట్లలో పంట వ్యర్థాలను వినియోగించడం ఒక పరిష్కార మార్గమే అయినప్పటికీ, పొలం నుంచి పవర్‌ప్లాంట్‌కు ఈ వరిగడ్డి గుళికలను రవాణా చేసే వ్యవస్థ లేదు. పంటలకు కనీస మద్దతు ధర నిర్ణయించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కచ్చితమైన విధానాలు పాటించకపోవడం రైతులకు నష్టాలకు దారితీస్తోంది. సీజన్‌లో రెండు పంటలు వేస్తేనే కానీ తమకు నష్టాలు తీరవన్న ఉద్దేశంతో రైతులు వరిగడ్డిని దగ్ధం చేసి గోధుమ పంట సాగుకు సమాయత్తం అవుతుంటారు. అదే పంట వ్యర్థాల దగ్ధానికి దోహదమవుతోంది. వరికి బదులుగా పెసర వంటి పప్పు ధాన్యాల సాగును చేపట్టినా గిట్టుబాటు ధర లభించడం లేదు. అందువల్ల చేసేది లేక వరిని సాగు చేయవలసి వస్తోందని రైతులు చెబుతున్నారు. వరిగడ్డి దగ్ధం వల్ల ఉత్పన్నమయ్యే కాలుష్యాల నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాజకీయాలను పక్కనపెట్టి సమష్టిగా కృషి చేస్తేనే కానీ సత్ఫలితాలు రావు. ఢిల్లీలో గత ఏడాది రికార్డు స్థాయిలో వాయు నాణ్యతా ప్రమాణాలు పడిపోయాయి. మళ్లీ గత కొన్ని రోజులుగా వాయు నాణ్యత క్షీణిస్తోంది. గత మూడు నెలల్లో మొదటిసారి ఎక్యుఐ (వాయు నాణ్యత ప్రమాణాలు) 200 నుంచి 300 మధ్యకు చేరుకుంది. ఐక్యుఎయిర్ 2023 నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక కాలుష్య దేశాల్లో మన దేశం మూడో స్థానంలో ఉంది. దేశంలో సగటున క్యూబిక్ సెంటీమీటర్‌కు ఎయిర్‌బోర్న్ పర్టిక్యులర్ మేటర్ (ఎం.పి) 2.5 మైక్రోగ్రామ్స్ గాను, గాఢత 54.4 మైక్రోగ్రామ్స్ గాను కొనసాగుతోంది. గాలిలో కాలుష్యానికి కారణమయ్యే వివిధ రకాల వాయువులు, రసాయనాల మిశ్రమాన్ని ఎంపిగా పేర్కొంటారు. వాయు కాలుష్యం కారణంగానే మన దేశంలో సగటున సంవత్సరానికి రూ. 2.7 లక్షల కోట్ల ఆర్థిక నష్టం వాటిల్లుతోందని నివేదికలు చెబుతున్నాయి. స్థూల జాతీయోత్పత్తిలో ఇది 1.36 శాతం. వాహనాల నుంచి పరిశ్రమల నుంచి వెలువడే కర్బన ఉద్గారాలు, రసాయన వాయువులు, పరిశ్రమల నుంచి వెలువడే సల్ఫర్‌డైయాక్సైడ్, కార్బన్ డైయాక్సైడ్ కాలుష్యాలతో వాతావరణం పూర్తిగా కలుషితమవుతోంది. పంట వ్యర్థాలను దగ్ధం చేయడంతో శీతాకాలంలో ప్రజలకు శ్వాసకోశ సమస్యలు, గుండెజబ్బులు, అకాల మరణాలు సంభవిస్తున్నాయి. నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం (ఎన్‌సిఎపి) ప్రస్తుతం వాయు నాణ్యత పిఎం 2.5 కంటే తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యంలో కనీసం 20నుంచి 40 శాతం వరకైనా 2026 నాటికి సాధించవలసి ఉంది. ఈ మేరకు లక్ష్యాలను సాధించకపోతే ఢిల్లీలో ఎవరూ నివసించలేని దుర్భర పరిస్థితి దాపురిస్తుంది.

# నిబంధనలు పాటించని ఆస్పత్రులు సీజ్.. చట్టరీత్యా చర్యలు

**– డాక్టర్ వెంకటరమణ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి**





వరంగల్ జిల్, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె వెంకటరమణ మరియు తన సిబ్బందితో కలిసి శివనగర్ లోని హెల్త్ లైన్ డయాగ్నొస్టిక్ సెంటర్ మరియు ఫోర్ట్ వరంగల్ లో ఆర్ఎంపి క్లినిక్ ను తనిఖీ చేసి సీజ్ చేయడం జరిగినది వీరు అర్హత లేకుండా మరియు రిజిస్ట్రేషన్ లేకుండా నిర్వహిస్తున్నందుకు వీరిపైన చట్టప్రకారం చర్యలు ఉంటాయని తెలిపినారు. ప్రైవేట్ హాస్పిటల్స్ , క్లినిక్కులు, పోలీక్లినిక్కులు, నడిపే వారు తప్పనిసరిగా నియమనిబంధనలు పాటించాలని కోరారు. జిల్లాలో అన్ని క్లినిక్కులు, పోలీ క్లినిక్కులు, ల్యాబులు హాస్పిటల్స్ ,వెల్నెస్ సెంటర్లు, ఫీజియోథెరఫీ సెంటర్లు, కంటి దావకానలు క్లినిక్కులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి, అలాగే ఆయుర్వేద, యునాని, హెూమియో, సిద్ధ, యోగ, నేచురోపతి వంటి అన్ని దావకానలు క్లినిక్కులు కూడా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని లేనిచో పెనాలిటీ వేసి సీజ్ చేయటము జరుగునని తెలిపినారు. అటువంటి క్లినిక్కులు, ఆసుపత్రులపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడును అని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయిలోని ప్రత్యేక బృందాలు ప్రతి క్లినిక్, డయాగ్నొస్టిక్ సెంటర్ హాస్పిటల్స్ ఆయుష్ సెంటర్లను కూడా తనికీ చేసి నిబంధనల ప్రకారం లేని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడును అని తెలిపారు. ఆర్ఎంపీలు పీఎంపీలు పేరుకు ముందు డాక్టర్ అని రాసుకోకుడదని వారి కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలనీ ఇంజెక్షన్లు, సెలైన్ లు పెట్టరాదని అల్లోపతీ వైద్యం చేయరాదని వారి దగ్గర మందుల నిల్వ ఉంచుకోరాదని అయన తెలిపారు. విదేశాలలో వైద్య విద్య అభ్యసించిన డాక్టర్లు తప్పనిసరిగా FMGE టెస్టులో ఉతీర్ణులై, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లో రిజిస్ట్రేషన్ చేయించుకొని తర్వాతనే హాస్పిటల్స్ లో వైద్యము చేయాలని తెలిపారు. ప్రతి వైద్యుడు తప్పనిసరిగా ప్రిస్క్రిప్షన్ లెజబుల్ గా మాత్రమే వ్రయాలని కోరారు. ప్రతి క్లినిక్, పోలీక్లినిక్, నర్సింగ్ హెూమ్ హాస్పిటల్ ఆయుష్ క్లినికల్, పోలీ క్లినిక్ ఆసుపత్రుల వారు వారి వారి సెంటర్లలో వసూలు చేయి ఫీజుల వివరములు తప్పనిసరిగా తెలుగు, ఇంగ్లీష్ భాషలో రిసెప్షన్ నందు బోర్డులు ఏర్పాటు చేయాలనీ, ఆ ప్రకారమే రోగుల నుండి చార్జీలు వసూలు చేయాలనీ, అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పరిశుభ్రత, సౌకర్యాలు అందించే విషయంలో ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని వారి, వారి ఇంస్టిట్యూట్స్లో పని చేసే వైద్యులు వారి రిజిస్ట్రేషన్ నంబర్లు, వారి వారి విద్యార్హతలు కూడా రిసెప్షన్ వద్ద ప్రదర్శించాలని కోరారు. ప్రతి హాస్పిటల్ , నర్సింగ్ హెూమ్ వారు నిర్ణయించుకున్న రేట్స్ (రాక్ రేట్లను) ప్రతి సంవత్సరం జూన్ నెల మొదటివారంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో అందచేయాలని లేనిచో కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సి-సెక్షన్ కాన్పుల శాతం ఎక్కువగా ఉంటుంది అనవసరంగా ఇండికేషన్ లేకుండా సి-సెక్షన్ కాన్పులు చేస్తే అట్టి డాక్టర్లపై చర్యలతో పాటు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కు రాసి సదరు వైద్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎం టి పి రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు మాత్రమే నిబండలంకు లోబడి ఇద్దరు డాక్టర్ల సమక్షంలో అబార్షన్ చేయాలనీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు లేకుండా అర్హత లేని డాక్టర్లు అబార్షన్ చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వచ్చిన జబ్బుల గురుంచి పేషెంట్లకు తప్పనిసరిగా వారికీ అర్థమయ్యే భాషలో వివరించాలని, జబ్బుకు అయ్యే ఖర్చులని కూడా ముందుగానే వివరించాలని, రోగుల హక్కులు, బాధ్యతలు ప్రతి ఆసుపత్రిలో తెలిపే విదంగా బోర్డులను ఏర్పాటు చేయాలనీ కోరారు. మలేరియా డెంగ్యూ టీబీ, ఎయిడ్స్ వంటి వ్యాధులు సోకిన వారి వివరములు ప్రతినెలా జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు తెలపాలని కోరారు. జిల్లాలో తనికీ బృందాలు నిరంతరం క్లినిక్కులు, ఆస్పత్రులు, తనికీ చేస్తుంటాయని, తనికీ అధికారులు అడిగిన వెంటనే అన్ని రకాల అనుమతులకు సంబందించిన సర్టిఫికెట్లు, సిబ్బంది వివరములు ధరల పట్టికలు చూపించవలెనని తెలిపినారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె వెంకటరమణ, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఎస్ ఓ విజయలక్ష్మి, ఎల్ డి కంప్యూటర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# ప్రజలను తప్పు దోవ పట్టించడానికి బిఆర్ఎస్ యత్నం

**రాజేంద్రప్రసాద్ యాదవ్**



వనపర్తి జిల్లా, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లాలోని రాష్ట్ర ప్రణాళిక సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డి కార్యాలయంలో శనివారం శ్రీరంగాపూర్ మాజీ జెడ్పిటిసి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ క్రమంలో రాజేంద్ర ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వం ఉన్నటువంటి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా ప్రజాసేవ చేయాలనేటువంటి విధానంతో ముందుకు వెళ్తా ఉంది. ఒక్కరోజు కూడా పట్టించుకోన్నటువంటి బిఆర్ఎస్ బిజెపి పార్టీలు ప్రజలకు నానా విధాలుగా ఇబ్బందులు కలిగించి, నాడు పబ్బం గడుపుకున్నారు. కానీ ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో, యావత్తు మంత్రివర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రివర్యులు ఎనుము ల రేవంత్ రెడ్డి మరియు క్యాబినెట్ తీసుకునేటటువంటి నిర్ణయా లలో భాగంగా గత 11 సంవత్సరాల నుంచి ఏక్కడ కూడా ఏ..విపత్తు సమయంలో నష్టపోయిన వారి కుటుంబాలను ఆదుకోవడానికి గత చేతకాని ప్రభుత్వాలను నడిపిన పార్టీలకు చంపపెట్టుగా, నేడుకాంగ్రెస్ పార్టీ ప్రస్తుత ప్రభుత్వ ఆధ్వర్యంలో, వనపర్తి జిల్లాలో దాదాపుగా 253 పాక్షికంగా, ఇల్లు దెబ్బతిని ఇల్లు పూర్తిగా కోల్పోయి ఉన్న వారికి 45 లక్షల రూపాయలు..మధ్యలో దళారీ లేకుండా, వారి వారి ఖాతాలో పరిహారం జమ చేయడం జరిగింది. జీవో నెంబర్ 31 ద్వారా ఈ జిల్లాలో దాదాపుగా 1900 వందల ఎకరాలకు సంబంధించినటువంటి, 2400 రైతులు ఈ మధ్యకాలంలోనే వర్షాలకు దెబ్బతిన్న వారికి ప్రభుత్వ నిర్ణయించిన ప్రకారంగా,ఎకరాకు పదివేల చొప్పున ఈ జిల్లాలో 1,98,67,750 రూపాయలు దాదాపుగా వనపర్తి జిల్లాలో 20 రకాల పంటలు వేసిన వారికి రైతన్నని ఆదుకోవాలని సంకల్పంతో ఈ కష్టకాలంలో చేయుటనందించి నష్టపారిహారం ఇచ్చినటువంటి ప్రజా ప్రభుత్వం అని కొనియాడారు. ఈ మధ్యకాలంలో కొంతమంది విపక్ష నాయకులు రైతులకు మేమేదో అధికారంలో ఉన్నప్పుడు పూర్తిస్థాయి రుణమాఫీ చేసినట్టుగ, పావులా కడితే పావులా మాఫీ చేస్తామని చెప్పడానికాగత కాంగ్రెస్ ప్రభుత్వాలు చేపట్టిన పంట కాలువలు మిగిలిపోయిన పూర్తి చేసినట్టుగా, ఉద్యమాలు చేస్తున్నారు. రైతుబంధు గుట్టలకు, కూడా నట్ల పేరిట మోసం చేసి నిజమైన రైతంగానికి సరైన సమయంలో సరైన స్థాయిలో అందించపోవడానికి మేమే కారణమని చెప్తారా.. 29.10.2024 నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టబోయే ప్రజలను తప్పుదోవ పట్టించే కార్యక్రమాలు ఇంతవరకు సభాబమని ప్రశ్నించరు.. ఇవాళ నిజమైన రైతంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం 15వేల రూపాయలు ఇవ్వబోతుంది. అంతేకాకుండా కొంత సాంకేతిక కారణాల వలన పాస్బుక్లో ఒక పేరు,ఆధార్ కార్డులో ఒక పేరు, బ్యాంక్ అకౌంట్ లో ఒక పేరు, కూడా ఓటర్ కార్డులో ఒక పేరు, ఉండడం వలన అట్టివారికి వారికి రుణమాఫీ కాలేదు. అటువంటివి కూడా త్వరలోనే ప్రభుత్వం తప్పులను సరిచేసి విధంగా సంబంధిత వ్యవసాయ అధికారులకు గతంలోని ఆదేశాలిచ్చినందున, అట్టి సమయములో విచారణ జరిపిన వారి పూర్తి వివరాలు ప్రభుత్వానికి అందిన వెంబడే మాఫీ అవుతాయని, గౌరవ ముఖ్యమంత్రివర్యులు తెలపడం జరిగింది. రాజేంద్రప్రసాద్ యాదవ్ అన్నారు. ప్రజలారా విపక్షాల ఉచ్చులో పడకండి. వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మనవి చేస్తున్నాం. తెలంగాణ పిసిసి అధ్యక్షులు పెద్దలు మాన్యులు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు, నియోజక వర్గ ఇంచార్జ్ లకు, డీసీసీ అధ్యక్షులకు, సీనియర్ నాయకులకు గౌరవ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గ్రామ, మండల, నియోజక వర్గం, జిల్లా స్థాయిలలో ప్రభుత్వం వేయబోతున్న నామినేటెడ్ పోస్టులలో ఇంతకాలం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ కార్యకర్తలకు, నాయకులకు వారి, వారి స్థాయిలలో ప్రాధాన్యత ఇవ్వాలి. అని మొదటి నుంచి పార్టీ లో ఉంటూ క్రియాశీకంగా, చిత్తశుద్ధితో, అంకిత భావంతో ఎన్నో త్యాగాలు చేసిన నాయకులు పార్టీ పటిష్టత కోసం కృషి చేసిన నాయకులను పార్టీ ఈ సందర్భంగా గుర్తించి వారికి వారి స్థాయిలలో ఉన్న నామినేటెడ్ పోస్టులలో ప్రాధాన్యత ఇస్తామని అన్నార.ప్రధానంగా వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీలు, ఇందిరమ్మ కమిటీలు ఇలా మీ పరిధులలో ఉండే అన్ని రకాల నామినేటెడ్ పోస్టులలో క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ నాయకులకు చోటు కల్పించాలని తెలిపినందున కాంగ్రెస్ పార్టీ పెద్దలు అందరూ సమఆలోచనతో ముందుకెళ్తామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలిపార. ఈ కార్యక్రమంలోజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, రాష్ట్ర ఎస్టి సెల్ ప్రధాన కార్యదర్శి దేవ్జ నాయక్,వనపర్తి టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరి రాములు,జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు యాదయ్య,జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు చీర్ల జనార్ధన్ బాలరాజు, సేవాదళ్ అధ్యక్షులు జానకి రాములు, జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు ఎండి ఇర్షాద్ పెద్దమందడి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పెంటన్న, సినియర్ నాయకులు సహదేవుడు, శనాయిపల్లి వెంకటస్వామి గౌడ్,గోపాల్పేట సోషల్ మీడియా కావలి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు

**♦ హనుమకొండ జిల్లా డిఆర్వో వై.వి.గణేష్**



హనుమకొండ, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): ఉజ్వల భవిష్యత్తు కలిగిన యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాలులో యువత మత్తు పదార్థాల నియంత్రణపై హనుమకొండ జిల్లా డి.ఆర్.ఓ వై.వీ గణేష్, సెంట్రల్ జోన్ డిసిపి సలీమా, ఇతర శాఖల అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులు వివరించారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవడంలో తమ కుటుంబీకుల బాధ్యత కీలకం అని అన్నారు. తమ పిల్లల ఆహారపు అలవాట్లపై ప్రతి రోజు నిఘా ఉండాలన్నారు. ఎదిగే టీనేజ్ పిల్లల పట్ల తల్లిదండ్రుల ప్రత్యేక శ్రద్ధ అవసరం అని అన్నారు. చదువు చెప్పే టీచర్ తమ విద్యార్థి యెక్క ఆలోచన విధానాలు, వారి వ్యవహార శైలి, అలవాట్ల పై ప్రత్యేక శ్రద్ధ అవసరం అన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు అయిన విద్యార్థిని దగ్గరలో ఉన్న అధికారుల దృష్టి కి తీసుకొని వెళ్ళి వారిని రి-హాబిలిటేషన్ సెంటర్లకు తీసుకెళ్ళి చికిత్స అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి పాఠశాల, కళాశాల పరిసర ప్రాంతాలలో ఉన్న పాన్ షాప్లు , చిన్న చిన్న సిగరెట్ విక్రయ దుకాణాల పట్ల నిరంతర నిఘా ఉండేలా చూసుకోవాలని అన్నారు. మత్తు పదార్థాల అరికట్టడంలో పోలీసులదే ముఖ్య పాత్ర అన్నారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుండి వచ్చే కమర్షియల్, అనుమానాస్పదంగా ఉన్న ప్రతి ఒక్క వాహనాలను తనిఖీ చేయాలన్నారు. పోలీసులు ముఖ్యంగా పాఠశాల , జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న అన్ని దుకాణాల పట్ల నిరంతర నిఘా, ఎప్పటికప్పుడు ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాల , జూనియర్ కళాశాల యాజమాన్యంతో మాట్లాడి అవగాహన సదస్సు కల్పించాలని కోరారు. మత్తు రహిత సమాజం నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రతి పాఠశాల కళాశాలలో ప్రహరీ క్లబ్ ల నిర్మాణం జరగాలని అని, వాటి ద్వారా మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ అదనపు డి.సి. పి సలీమా మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనాలను తనిఖీ చేసే కార్యక్రమం ముమ్మరం చేసి , ప్రభుత్వ , ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల చుట్టు పక్కల అవరణాలల్లో ఉన్న ఏ ఒక్క పాన్ షాపు, సిగరెట్ విక్రయ దుకాణాల ఉండకుండా చూడాలని పోలీసు అధికారులు ఆదేశించారు. రద్దీగా, కూడలిలో ఉన్న ప్రతి ఒక్క పాన్ షాపు, సిగరెట్ విక్రయ దుకాణాల పట్ల ప్రత్యేక నిఘా అవసరం అని అన్నారు. అనుమానాస్పదంగా తిరిగే వాహనాలు కనిపిస్తే వెంటనే డయల్ 100, టోల్ ఫ్రీ 1908కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆరీవో నారాయణ, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఏ.సి.పిలు, నార్కోటిక్స్ , పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారంను రెవిన్యూ డివిజన్ ప్రకటనపై హర్షం వ్యక్తం



**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్**

ములుగు, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): శనివారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఏటూరునాగారం ను రెవిన్యూ డివిజన్ గా ప్రకటన దగ్గర ఉండి చేయించిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు గౌరవనీయులు ధనసరి అనసూయ సీతక్కకి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ అన్నారు.

# విద్యార్థులకు నాయ్యం చేయాలి

**–కెయూ విద్యార్థుల ఆందోళన అడ్డుకున్న పోలీస్లు**

**– యూనివర్సిటీ విద్యార్థులకు ఏబీఎస్ఎఫ్ అండగా ఉంటుంది**

**– ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్**



హన్మకొండ, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): హన్మకొండ కాకతీయ యూనివర్సిటీ లో శుక్రవారం రాత్రి పద్మాక్షి గర్ల్ హాస్టల్ లో ఉండే మహిళా విద్యార్థులను ఉన్నపళంగా ఖాళీ చేయమని చెప్పిన కాకతీయ యూనివర్సిటీ అధికారులు తీరు సిగ్గు చేటు అని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు ఈ సందర్బంగా విద్యార్థులు నిరసన చేస్తున్న స్థలానికి వెళ్లి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మంద నరేష్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ అధికారులు విద్యార్థి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ధ్వజమెత్తారు, తక్షణమే యూనివర్సిటీ అధికారులు స్పందించి విద్యార్థినీల పట్ల వ్యవహరించిన అధికారులను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి నిరంతరం పోరాడుతామని హెచ్చరించారు.

# ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతగా ఉండాలి



ములుగు జిల్లా, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతగా, అంకితభావంతో, సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఒలతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, డి పి ఓ దేవ్ రాజ్ లతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులుగా విధి నిర్వహణలో ఎన్నో మంచి పనులు చేసే అవకాశం ఉంటుందని దీన్ని సద్వినియోగం చేసుకొని మనసుకు సంతృప్తినిచ్చే విధంగా మనసు పెట్టి పనిచేయాలన్నారు. జిల్లాలోని 31 వసతి గృహాల్లో అత్యవసర మైన 3 పనులను తక్షణమే నివేదిక సిద్ధం చేసి సమర్పించాలనీ అధికారులను సూచించారు. 3 రోజులలో పనులకు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం వసతి గృహాల నిర్వహణలో భాగంగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ ఎంతో డబ్బును వెచ్చిస్తుందని అన్నారు. వసతి గృహాలు, గురుకుల పాఠశాల పరిసరాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు మండల పర్యటనలో తప్పని సరిగా హాస్టల్స్, పాఠశాలలు తనిఖీ చేయాలని, పర్యటనలు వల్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు దోహదపడుతుందని అన్నారు. గ్రామాల్లో నీటిని సకాలంలో, సక్రమం గా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయడం పై మండల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లో వాటర్ లికేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి సరఫరా లో ఇబ్బందులు లేకుండా స్వచ్ఛమైన త్రాగు నీరు అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అన్నీ కులాల సామజిక వర్గాలకు సంబంధించిన ఆర్థిక పరమైన, సామజిక పరమైన మరియు రాజకీయ పరమైన సమస్యల గురించి మండల కేంద్రము లలో సమావేశాలు నిర్వహిం చాలని అన్నారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపి డి ఓ లు, ఎం పి ఓ లు, ఆర్ డబ్ల్యుఎస్ డి ఈలు, ఏ ఈ లు, తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం

**సమావేశంలో పాల్గొన్న ఆయా శాఖ అధికారులు**

**అవగాహన కల్పించిన ఆత్మకూర్ సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్**



ఆత్మకూర్, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక ఎంపిటిఓ కార్యాలయంలో మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు మండల స్థాయి ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు అమ్మాయిలకు అదే విధంగా 21 సంవత్సరాలలోపు అబ్బాయిలకు వివాహం జరిపినట్లైతే రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల జరిమన వధించబడుతుందని అంతేకాకుండా అమ్మాయిపై అబ్బాయి లైంగిక దాడి జరిపితే ఫోక్సో యాక్ట్ కేసు నమోదు చేయబడుతుంది. అదేవిధంగా అమ్మాయిలు ముఖ్యంగా పట్ల జాగ్రత్త వహిస్తూ తమ ఉన్నత విద్యను అభ్యసించాలని ఎటువంటి చెడు అలవాట్లకు బానిస కాకుండా దూరంగా ఉండాలని వివరించారు మరి ఎవరైనా అపరిచిత వ్యక్తులు లేదా కుటుంబంలోని వ్యక్తులు గాని స్నేహితులతో గాని అమ్మాయిల పట్ల అసభ్యకరమైన ప్రవర్తన చూపించినట్లయితే వెంటనే 100కు ఫోన్ చేయాలని లేదా 1098 కి ఫోన్ చేయాలని వివరించారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మండలం ఎంపీడీవో సుజాత, ఎమ్మార్వో చాంద్ పాషా, ఎంఈఓ బాలరాజు, సూపర్వైజర్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ విజయకుమార్, ఎంపీ ఓ శ్రీరాములు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారు అంగన్వాడి టీచర్స్ బాల బాలికలు బాలురు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ ప్రజా నిరసన సదస్సు పరిశీలించిన మాజీ వ్యవసాయ శాఖ మంత్రి



వనపర్తి జిల్లా, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): అక్టోబర్ 29న జరిగే రైతాంగ ప్రజా నిరసన సదస్సు కోసం పాలకెంద్రం దగ్గర ఉన్న ఖాళీ స్థలాన్ని నాయకులతో కలసి మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరిశీలించి సభ విజయవంతం కోసం పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అన్ని అనుమతులు తీసుకోవాలని వచ్చే రైతులకు సభలో ఏటువంటి అసౌకర్యాలు కలగకుండా మంచినీటి వసతి, భోజన సదుపాయలు కల్పించాలని అన్నారు. స్టేజ్ మరియు భోజన స్థలం, పార్కింగ్ దగ్గర ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాల గూర్చి వివరించారు. ఈ సమావేశములో మాజీ మంత్రివర్యులు టి.హరీష్ రావు జిల్లా మాజీ ఎం.ఎల్. ఎ లు, మాజీ ఎం.పిలు పాల్గొంటారని రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పి.రమేష్ గౌడ్, నందిమల్ల, అశోక్, మాణిక్యం, రవి ప్రకాష్ రెడ్డి, నాయకులు ఉంగ్లమ్. తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, గంధం పరంజ్యోతి, ధర్మా నాయక్, మహేశ్వర్ రెడ్డి, దేవర్ల నరసింహ, మద్రికుట శ్రీను, శాంతాన్న, సూర్య వంశపు గిరి, జోహెబ్బ్ హుస్సేన్, ముద్దుసర్, చిట్యాల రాము, గౌడ్ నాయక్, క్రాంతి, హనుమంతు, బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు పద్ధతులపై రైతు వేదికలో శిక్షణ



ములుగు జిల్లా, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): ఖరీఫ్ 2024 25 సీజన్లో వరి ధాన్యం కొనుగోలు చేయవలసిన పద్ధతులపై తాడ్వాయిలోని రైతు వేదికలో తాడ్వాయి మరియు గోవిందరావుపేట మండలంలకు సంబంధించి శనివారం పౌరసరఫరాల శాఖ ద్వారా జిల్లా కలెక్టర్ ఆదేశం ప్రకారం బి. రాంపతి జిల్లా మేనేజర్ పౌరసరఫరాలు ఆధ్వర్యంలో పిపిసి సెంటర్ ఇన్చార్జి లకు, బుక్ కీపర్ లకు, వ్యవసాయ అధికారులకు మరియు ఆదర్శ రైతులకు శిక్షణ తరగతులు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా మేనేజర్ పలు సలహాలు మరియు సూచనలు కొనుగోలు కేంద్రాల నిర్వహించే వారికి ఇచ్చారు ముఖ్యంగా రైతుల కొనుగోలు వివరాలు మరియు చెల్లింపులకు సంబంధించి ఆన్లైన్లో ఏ విధంగా నమోదు చేయాలో మరియు తేమశాతం గుర్తించడం దొడ్డు రకం మరియు సన్నధాన్యం రకం గుర్తించడం దొడ్డు రకం సన్న రకం దాన్యం ఆన్లైన్లో నమోదు చేయవలసిన విధానాలు మరియు గ్రేయిన్ కాలిపర్ మరియు హస్కరిమూవర్ పరికరముల ద్వారా సన్నధాన్యం మరియు దొడ్డు ధాన్యం ఏ విధంగా గుర్తించాలో పౌరసరఫరాల శాఖ అధికారుల ద్వారా సూచించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల జిల్లా పౌరసరఫరాల అధికారి ఫైసల్ హుస్సేన్ డిసిఓ సర్దార్ సింగ్ జిసిసి మేనేజర్, తహసీల్దార్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు బుక్ కీపర్ లు మరియు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆదర్శ రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా మేనేజర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు నిర్వహించేవారు రైతుల నుండి వచ్చే దాన్యం పారదర్శకంగా కొనాలని వారిని ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని నీళ్లు మరియు ఇతర మౌలిక వసతులు కల్పించాలని కొన్న ధాన్యం వెంటనే ట్రాన్స్ పోర్టు కాంట్రాక్టర్ల ద్వారా ట్యాగింగ్ చేయబడిన మిల్లులకు పంపించాలని సూచించారు ప్రభుత్వం నిర్దేశించిన ఎఫ్ ఏ క్యూ ప్రమాణాలు పాటించకుండా ఇంకా ఏమైనా అవకతవకలకు పాల్పడితే కొనుగోలు కేంద్రం నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశాలు జారీ చేశారు.

# ముగిసిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్





ములుగు జిల్లా, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): యునెస్కో వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్ 2024 శనివారం టూరిజం క్లబ్ వాలంటీర్ క్యాంపు 2024 దిగ్విజయంగా శనివారం పూర్తిచేసుకుని వాలిడిక్టరీ ఫంక్షన్ చేయడం జరిగింది. ఈ వ్యాలిడిక్టరీ ఫంక్షన్ కి డిస్టిక్ కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ దివాకర టిఎస్ మరియు రిటైర్డ్ సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ బీపీ ఆచార్య కాకతీయ హెరిటేజ్ ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమానికి వచ్చారు మరియు ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా నుండి డిప్యూటీ సూపరింటెంటింగ్ ఆర్కియాలజిస్ట్ హైదరాబాద్ సర్కిల్ మరియు కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ ఎం పాండురంగారావు వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్ 20 24 కోఆర్డినేటర్ శ్రీధర్ రావు డిస్టిక్ టూరిజం ఆఫీసర్ ఎం శివాజీ కార్యక్రమంలో ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా కన్జర్వేషన్ అసిస్టెంట్ శ్రీ మాడిపల్లి మల్లేశం అండ్ యువ టూరిజం క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ ములుగు స్టేజి ఇన్ అలంకరించారు. బీపీ ఆచార్య మాట్లాడుతూ ఈ 12 రోజులలో వాలంటీర్స్ ఏం నేర్చుకున్నారు ఏ విధమైన ట్రైనింగ్ తీసుకున్నారని ప్రతి ఒక్కరిని అడిగి ఫీడ్బ్యాక్ తీసుకున్నారు తర్వాత డిస్టిక్ కలెక్టర్ మాట్లాడుతూ ట్రైనింగ్ అనేది మీకు ఒక ఐడియా జనరేట్ కావడానికి మిమ్మల్ని మోటివేట్ చేయడానికి ఉపయోగపడుతుంది కానీ మనిషికి మన వ్యక్తిత్వం వికాసం డెవలప్ చేసుకోవాలి తద్వారానే ఇలాంటి డ్రైవింగ్ సన్నీ కూడా మీకు మోటివేషన్ గా ఉపయోగపడతాయి అని అన్నారు. ప్రొఫెసర్ పాండురంగారావు మాట్లాడుతూ సక్సెస్ఫుల్గా మూడోసారి వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ ప్రోగ్రాం పూర్తి చేసుకున్నాం మరియు ఈసారి తెలంగాణ ప్రభుత్వం పర్యాటక శాఖ ప్రోత్సాహంతో యువ టూరిజం క్లబ్ వాలంటీర్ ప్రోగ్రాం కూడా 40 మంది స్టూడెంట్ని వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ 40 మందిని మొత్తం 18 మెంబర్స్ కి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది అన్ని సబ్జెక్టులలో వివిధ రకాలైన ప్రొఫెసర్లను పిలిచి వెళ్ళకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది అని అన్నారు యువ టూరిజం క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ మాట్లాడుతూ కార్యక్రమం చివర్లో అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ హైదరాబాదులోని గవర్నమెంట్ సిటీ కాలేజ్ టూరిజం టూరిజం స్టూడెంట్స్ మరియు పింగిలి మహిళా డిగ్రీ కాలేజ్ మరియు పీజీ కాలేజీ నుండి హిస్టరీ చదువుతున్న విద్యార్థులు మరియు కాకతీయ యూనివర్సిటీలో హిస్టరీ అండ్ టూరిజ మేనేజ్మెంట్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ములుగు డిగ్రీ కాలేజీలోని విద్యార్థిని విద్యార్థులు మరియు ఆంధ్రప్రదేశ్ తమిళనాడు కేరళ నుండి విద్యార్థిని విద్యార్థులు 18 మెంబర్స్ హాజరైనారు వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ యువ టూరిజం క్లబ్స్ స్టూడెంట్స్ ని పంపించిన ప్రిన్సిపాల్ కాలేజ్ మేనేజ్మెంట్స్ అందరికి కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం అన్ని నడిపించిన పాండురంగారావు సార్ కి కాకతీయ ట్రస్ట్ కి తెలంగాణ టూరిజం సెక్రటరీ మేడంకి పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డికి మరియు ఈ ప్రోగ్రాం వెనుక పని చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఎలక్ట్రానిక్ మీడియా అరకిలోజికల్ సర్వే ఆఫ్ ఇండియా స్టాఫ్ తెలంగాణ టూరిజం స్టాఫ్ కి ఎండోమెంట్ శాఖ సిబ్బందికి అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# ఉచితంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ

**రోటరీ క్లబ్ అభ్యుదయ ఉప్పల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో**



ఆత్మకూర్ అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మోట్లంపల్లి గ్రామంలో స్థానిక ఎంపీపీ ఎస్ పాఠశాలలో రోటరీ క్లబ్ అభ్యుదయ ఉప్పల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో పాఠశాలలో 117 మంది విద్యార్థులకు ఉచితంగా స్కూల్ స్కూల్ బ్యాగ్స్ మరియు స్నాక్స్ ను పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారి బాలరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు అదేవిధంగా రోటరీ క్లబ్ వారు చేస్తున్నటువంటి సేవలను ఎంతగానో ఆయన కొనియాడారు. అనంతరం రోటరీ క్లబ్ అభ్యుదయ ఉప్పల్ అధ్యక్షులు రాజేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు మా క్లబ్ వారి సహాయ సహకారాలు మంచిగా ఉపయోగించుకొని ఉన్నతమైన విజ్ఞానాన్ని పెంపొందాలని అదేవిధంగా విద్యార్థులకు మరెన్నో కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వీరన్న, కాంప్లెక్స్ హెచ్ఎం విష్ణువర్ధన్ రెడ్డి, అమరచింత ఎంఈఓ భాస్కర్ సింగ్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు మరియు రోటరీ క్లబ్ సభ్యులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



వరంగల్ జిల్లా, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను మానవతా దృక్పథంతో సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాసత్య శారదా అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన దివ్యాంగులు, వయోవృద్ధుల ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి దివ్యాంగులు, వయోవృద్ధుల నుండి వినతులు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి దివ్యాంగులు, వయోవృద్ధులు వివిధ రకాల సమస్యల పరిష్కారానికి మొత్తం (8) దరఖాస్తులు సమర్పించగా, అందులో 4 డీఆర్డీఓ, 3 సంక్షేమ శాఖ, 1 సివిల్ సప్లైస్ కు చెందిన ఫిర్యాదులను ఆయా శాఖలకు ఎండార్స్ చేస్తూ మానవతా దృక్పథంతో త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, వృద్ధులు, దివ్యాంగులు ఉన్నారు.

# స్థానిక సంస్థల వెనుకబాటు స్వభావం, ప్రభావ విచారణ

మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ మరియు సభ్యులు రాష్ట్రంలోని స్థానిక సంస్థల వారీగా వెనుకబాటు తనం యొక్క స్వభావం, ప్రభావాన్ని సమకాలీన కుణ్ణమైన అనుభవ పూర్వక విచారణ నిర్వహించటానికి హనుమకొండ కలెక్టర్ కార్యాలయం నందు హాజరు అగుచున్నారని, ఇట్టి విచారణ తేదీ 02.11.2024 శనివారం రోజున ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు హనుమకొండ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించబడునని కావున, మహబూబాబాద్ జిల్లాలోని అన్ని కులాలకు సంబంధించినటువంటి ఆసక్తి కలిగిన ప్రతినిధులు వారి వారి కులాలలో ఉన్నటువంటి సమస్యలు రాజకీయపరమైన, సామాజికపరమైన, ఆర్థికపరమైన అభ్యర్ధనలు, సలహాలు మరియు ఆక్షేపణలను కమిషన్ చైర్మన్ లేదా సభ్య కార్యదర్శి పేరిట బహిరంగ విచారణ రోజున 6 సెట్ల కాపీలతో పాటు అఫిడవిట్ (20/– రూపాయలు నాన్ జ్యుడీషియల్ స్టాంపు పేపరుపై) సమర్పించి ప్రత్యక్ష విచారణకు హాజరగుటకు అవగాహన సమవేశము తేదీ : 28.10.2024 మద్యాహ్నం 2:00 గంటలకు బి.సి సంక్షేమ కార్యాలమము IDOC మహబూబాబాద్ నందు హాజరు కాగలరని జిల్లా బి.సి. సంక్షేమ ఆధికారి యం. నరసింహ స్వామి కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలి

హన్మకొండ, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలోని 15వ డివిజన్ మొగిలిచర్ల రైతు వేదిక భవనంలో జిడబ్ల్యూ ఎంసీ పరిధిలోని 15వ డివిజన్లో గల అభివృద్ధి పనుల పురోగతి, సమస్యల పరిష్కారంపై శనివారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడ హాజరైనారు. అనంతరం రెడ్డిపాలెం గ్రామంలోని బొడ్రాయి వద్ద ప్రజలు అధికారులతో ప్రజలు ఎదుర్కొంటూ సమస్యలను అడిగి తెలుసుకుని వారి పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది. 15వ డివిజన్ మొగిలిచర్ల గ్రామ పరిధిలోని శానిటేషన్, నీటి సరఫరా, వివిధ ప్రభుత్వ పథకాల కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులు, వైద్య సేవలు, గుడుంబా, గంజాయి నిర్మూలన, తదితర సమస్యల పురోగతి గురించి ఎమ్మెల్యే సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల



సహకారం లేనిది అధికారులు ఏమి చేయలేరని సమస్యల పరిష్కారానికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు.ప్రభుత్వంపై ఆధారపడకుండా సామాజిక బాధ్యతతో పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. వచ్చే ఐదు సంవత్సరాలలో లోగా ప్రాధాన్యత క్రమంలో చేసి సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు.

# యాపర్లలో బడి తోట ప్రారంభం

పెబ్బేరు, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలం యాపర్ల గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణంలో సేంద్రీయ సాగు విధానాన్ని విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం ద్వారా అవగాహన చేయటం, బడి తోటలో పండిన ఆకుకూరలతో మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులలో పౌష్టికాహార లోపాన్ని తక్కువ ఖర్చుతో సరి చేయవచ్చని పాఠశాల ఆవరణంలో దేశవాళీ విత్తనాలతో బడి తోటను ప్రధానోపాధ్యాయులు ఉస్సేన్ మరియు భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి గ్రామ పెద్దలు నరేందర్ రెడ్డి హాజరై బడి తోటను పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేయడం సంతోషదాయకమని తెలిపారు.దాంతో పాటు అమ్మ కోసం ఒక మొక్క అనే కార్యక్రమంలో భాగంగా హరితహార కార్యక్రమాన్ని చేపట్టాలని నాటిన మొక్కలను జంతువుల నుంచి కాపాడడం గురించి దాదాపు 200 అడుగుల ఐరన్ జాలి మరియు సిమెంట్ స్తంభాలను పాతించటానికి అయ్యే ఖర్చు దాదాపు 40000 రూపాయలు దాకా ఉంటుంది. వాటిని గ్రామ పెద్ద నరేందర్ రెడ్డి విరాళం ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు మురళీకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్నంత దిగ్విజయంగా పూర్తి చేశారని ఉపాధ్యాయ



బృందం తరఫున వారికి వివరించారు. వీరితోపాటు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జయమ్మ , పంచాయతీ కార్యదర్శి జ్యోతి ,అంగన్వాడీ టీచర్లు అల్లి రాణి,సౌందర్య ఆయాలు శంకరమ్మ , చంద్రకళ రైతు కమిటీ కోశాదికారి స్వరాజ్యం బాబు, గ్రామస్తులు రాణి మొదలగువారు పాల్గొన్నారు.

# జిల్లాలోని మారుమూల ప్రాంతాలకు కూడా ఇంటర్నెట్

**– 4జి సేవలు అందించాలి**

**– తారాచంద్ కంట్రోలర్ మరియు కమ్యూనికేషన్ అకౌంటింగ్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో డిపార్ట్మెంట్ ఆఫ్ టెలికం తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ ఎస్ తారాచంద్ కంట్రోలర్ మరియు కమ్యూనికేషన్ అకౌంటింగ్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి జిల్లాలో బిఎస్ఎన్ఎల్, టి ఫైబర్ వారు చేపడుతున్న ఇంటర్నెట్ 4జీ మొబైల్ టవర్స్ అభివృద్ధి పనుల గురించిసమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా సీసీఏ తారాచంద్ మాట్లాడుతూ నేటి రోజుల్లో సెల్ మరియు అంతర్జాల సేవలు చాలా అవసరమని ప్రభుత్వ సేవలు పొందేందుకు ప్రాధాన్యత బట్టి టవర్లు నిర్మాణం చేపడతామన్నారు. జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో కూడా బిఎస్ఎన్ఎల్ ఇంటర్నెట్, 4జి మొబైల్ సేవలు అందించడం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో కృషి చేస్తున్నామని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఇంటర్నెట్ మరియు ఫోర్ జి మొబైల్ సేవలు అందించడం కోసం తమ వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు. జిల్లాలో బిఎస్ఎన్ఎల్ వారు చేపడుతున్న అభివృద్ధి పనులు జిల్లా పంచాయతీ




మరియు జిల్లా ప్లానింగ్ అధికారుల సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. మారు మారుమూల ప్రాంతాలలో టవర్లు ఏర్పాటు చేయటానికి ప్రజల్లో రేడియేషన్ గురించి వీడియోల ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు. తద్వారా మారుమూల గిరిజన ప్రాంతాలలో నివసిస్తున్న విద్యార్థులు మరియు ప్రజల అభివృద్ధికి దోహదం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఎన్ఐసిడిఐజి సుశీల్ కుమార్, బిఎస్ఎన్ఎల్ డీజీమ్ శ్రీనివాస్, ఏజిఎం సుధీర్, ఎస్డిఈ సక్రు నాయక్, షకీల్, బాలాజీ, ఏఏఓ ఉదయ్, ఓఎస్ శివరాంజీ, టీ ఫైబర్ ఆఫీసర్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

# జోరుగా కొనసాగుతున్న బిజెపి సభ్యత్వ నమోదు

**– బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో**

మక్తల్, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గ పరిధిలోని జౌలాపూర్ గ్రామంలో రాష్ట్ర బిజెపి అధిష్టానం ఆదేశాల మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జోరుగా బిజెపి ఇంటింటి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటింటికి వెళ్లి సభ్యత్వ నమోదు చేపట్టారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు బాలకృష్ణయ్య, వెంకటయ్య, బాలవర్ధన్,లాలు, నరసింహులు,వెంకటప్ప, విజయరామ్, యాదవ



రెడ్డి, ఆంజనేయులు, గోపాల్, ఆశప్ప, కిష్టప్ప, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా బెటాలియన్ పోలీసులు ఆందోళన

హైదరాబాద్: ఒకే పోలీసు విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బెటాలియన్ పోలీసులు ఆందోళనకు దిగారు. నిరసన కార్యక్రమాల్లో కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. వరంగల్ జిల్లాలోని మామునూరులో 4వ బెటాలియన్ కానిస్టేబుళ్లు ఆందోళన చేపట్టారు. మామునూరు బెటాలియన్ కమాండెంట్ ఆఫీస్ వద్ద బైఠాయించి నిరసనకు దిగారు. ఆందోళనల నేపథ్యంలో నల్గొండ గ్రామీణ ఎస్ఐ సైదాబాబుకు నిరసన సెగ తగిలింది. ఎస్ఐ గోబ్యాక్ అంటూ 12వ బెటాలియన్ కానిస్టేబుళ్లు నినాదాలు చేశారు. పోలీసుల కుటుంబసభ్యులపై సైదాబాబు దురుసుగా ప్రవర్తించారని నిరసనకు దిగారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో బెటాలియన్ కానిస్టేబుళ్ల కుటుంబసభ్యులు నిరసనకు దిగారు. సాగర్




రోడ్డుపై ధర్నా చేపట్టారు.

# జిల్లాలో విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు

**ఓటరు నమోదు, ఓటింగ్ శాతం పెంచడమే లక్ష్యం**

**నోడల్ అధికారిగా డిఆర్డి ఓ. పీడీ వసంత**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ జిల్లా, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): ఓటర్ జాబితా సవరణ 2024-25కు సంబంధించి ప్రణాళికాబద్ధంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ ప్రోగ్రామ్ కింద ఎలక్టోరల్ రోల్లో పేరు నమోదు, ఎలక్టోరల్ రోల్లో వారి ప్రస్తుత వివరాలను సరిదిద్దడం, మరణించిన కుటుంబ సభ్యుల పేరును తొలగించడం గురించి ఓటర్లకు అవగాహన కల్పించడానికి వివిధ కార్యక్రమాల్ని చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండి ఉండే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటరుగా నమోదయ్యి. ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. నవంబర్ 1వ తేదీన అన్ని ఇంజనీరింగ్ ,డిగ్రీ, మెడికల్, పాలిటెక్నిక్, ఐటిఐ కాలేజీల్లో ఓటరు నమోదు కార్యక్రమాలు, ఎలెక్టోరల్ లిటరసీ క్లబ్స్ నిర్వహణ ఉంటుందని దీనికి సమన్వయ అధికారులుగా డీఈఓ, డీఈఐఓ ,అన్ని కాలేజ్ ల ప్రిన్సిపాల్స్, ఈఆర్ఓ/ఏఈఆర్ఓ లు ఉంటారన్నారు. నవంబర్ 2న జిల్లా యువజన క్రీడల అధికారి జిల్లా ఉపాధి అధికారి, బూత్ లెవెల్ లో యువత కోసం ఎన్రోల్మెంట్ క్యాంప్స్ నిర్వహిస్తరన్నారు. నవంబర్ 7న గిరిజన గ్రామాలల్లో ఎన్రోల్మెంట్ క్యాంప్స్ ఏర్పాటు ఉంటుందని వీటికి జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, సమన్వయ అధికారులుగా వ్యవహరిస్తారన్నారు. నవంబర్ 8న అడిశనల్ పీడీ, మెప్మా పీడీ ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా మొదటిసారి ఓటరుగా నమోదు అయ్యే వారికి అలాగే కొత్తగ పెళ్లి అయిన మహిళలను ఓటరుగా నమోదు చేపించడం అలాగే వారికి ఓటు హక్కు పైన అవగాహన కల్పిస్తారన్నారు. అదే



రోజు మున్సిపల్ కమిషనర్, జిల్లా సంక్షేమ అధికారి, అడిశనల్ పీడీ మెప్మా పీడీ ల ఆధ్వర్యంలో మండల, అసెంబ్లీ,జిల్లా స్థాయిలో రంగోలి, మెహందీ పోటీలను నిర్వహించి అవగాహన కల్పించనున్నారు నవంబర్ 12న DEO, DIEO అధ్వర్యంలో స్కూల్స్, కాలేజ్ లో ఎలెక్టోరల్ లిటరసీ క్లబ్ లను ఏర్పాటు చేసి భవిష్యత్ లో ఓటరు గా మారే విద్యార్థులకు ఓటు హక్కు పైన అవగాహన కల్పిస్తారు. నవంబర్ 19న అధ్వర్యంలో చునవ్ పాఠశాల, బూత్ లెవల్ అధికారుల క్యాంపైన్ గురించి క్షేత్ర స్థాయిలో ఏలక్టోరల్ పద్ధతి పైన ఓటరులకు అవగాహనా కల్పించనున్నారు. నవంబర్ 26న డిప్యూటీ కమిషినర్ అఫ్ పోలీస్,మున్సిపల్ కమిషినర్, జిల్లా సంక్షేమ అధికారి, అడిషినల్ పీడీ మెప్మా పీడీ అసోసియేషన్ అధ్వర్యం లో అసెంబ్లీ నియోజక స్థాయిలో ర్యాలీ 2 k రన్,మానవ హారమ్ తదితర కార్యక్రమాల తో ఓటరులకి అవహగాన కల్పిస్తారన్నారు వచ్చే నెలలో వివిధ తేదీల్లో జరిగే స్వీప్ కార్యక్రమాలలో వివిధ వర్గాలకి చెందిన ప్రజలందరూ పాల్గొని.. కార్యక్రమాలను విజయవంతం చేసి ఓటరు నమోదు అలాగే ఓటింగ్ శాతం పెరగడంలో రాష్ట్ర స్థాయిలో మన జిల్లా ని మొదటి స్థానం లో నిలబెట్టేందుకు కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రజలని కోరారు

# వైయంసిఏ అధ్వర్యంలో విద్యార్థులకు నగదు ప్రోత్సహక పంపిణి






మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): శనివారం వై.యం.సి.ఎ కార్యదర్శి బొడ్డు సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో హాజరై మాట్లాడుతు వై.యం.సి.ఎ యొక్క సేవా భావము గొప్పదని భారతదేశంలో మొట్ట మొదటి ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల తమిళనాడులో స్థాపించి ఎంతోమంది క్రీడాకారులను తయారుచేసి భారతదేశం తరుపున పాల్గొనుటకు ప్రోత్సహించిందని, విద్యార్థులు కష్టపడి ఉన్నత చదువులు చదివి దేశాభివృద్ధికి తోడ్పడాలన్నారు. మంచి సేవాభావము కలిగి తల్లిదండ్రుల కోరిక తీర్చాలని దేశాభివృద్ధి విద్యార్థులైన మీపైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మండల విద్యాధికారి వి.వెంకటేశ్వర్లు, పాఠశాల ఇంఛార్జ్ సంజీవ, వై.యం.సి.ఎ మెంబర్స్ రెవరెండ్. అనూదిప్, ట్రెజరర్ బొడ్డు శశికర్, శకుంతల, కె. సతీష్, బి. వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నేత నెమలిని హౌస్ అరెస్టు చేసిన పోలీసులు

గోవిందరావుపేట, అక్టోబర్ 26 (తీన్మార్ న్యూస్): గోవిందరావుపేట మండల కేంద్రంలో తారక రామా కాలనీలో నేడు రాత్రి ఎమ్మార్పీఎస్ జాతీయ నేత నెమలి నర్సయ్య మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి రమేష్ లను పోలీసులు హౌస్ రెస్ట్ అరెస్టు చేయడం చాలా బాధాకరమని అంబేద్కర్ నగర్ గుడిసె వాసుల సంఘం కోఆర్డినేటర్ నాంపల్లి నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ములుగు మండలం ఇంచర్ల గ్రామపంచాయతీ రెవెన్యూ అధికారులు సర్వేనెంబర్ 17లో ప్రభుత్వ భూమిలో గత ఎనిమిది సంవత్సరాలు నుండి గుడిసెలు వేసుకొని అన్ని కులాల్లో ఉన్న పేదలు జీవిస్తూ ఏలాంటి జీవనాధారం గూడు లేని పేదలు ఉంటుంటే కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే ప్రతి ఇంటికి ప్రతి కుటుంబానికి ఇల్లు ఇంటి స్థలం ఇస్తాము అని వాగ్దానం పలికిన కాంగ్రెస్ పార్టీ. ప్రభుత్వం గుడిసెలను కూలగొట్టి వెళ్లగొట్టాలని ప్రయత్ననిచ్చడంలో భాగమే ముందస్తు అరెస్టు చేసి పసర పోలీసు స్టేషన్ లో పెట్టడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం నోటితో మాట్లాడుతూ నొసటితో ఎక్కిరిస్తుందనేది వాస్తవంగా కనపడుతుందని గతంలో ప్రభుత్వం లేనప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవ ఎమ్మెల్యే ప్రస్తుత మంత్రి సీతక్క మీకు నేను పట్టాలు ఇస్తా ఇల్లు కట్టిస్తా అన్న మాట మర్చిపోయి కూలగొట్టి మమ్ములను నిరశ్రాయులను చేయడం చాలా బాధాకరమని నాంపల్లి నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. పసర పోలీస్ స్టేషన్లో నిర్బంధించిన ఎమ్మార్పీఎస్ జాతీయ నేత నెమలి నర్సయ్య మాదిగను, మహాజన సోషలిస్ట్ పార్టీ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కల్లేపల్లి రమేష్ మాదిగ ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్వరలో అంబేద్కర్ నగర్ గుడిసే వాసుల కార్యాచరణలో భవిష్యత్తు ప్రణాళిక తయారు చేయడం జరుగుతుందని ప్రజలకు పిలుపునిచ్చారు.




# నగరంలో భారీగా డ్రగ్స్ పట్టివేత

**– రెండు వేర్వేరు కేసుల్లో ఐదుగురి అరెస్టు**

సిటీ: నగరంలో డ్రగ్స్ సరఫరా అవుతున్నాయన్న సమాచారంతో హైదరాబాద్ నార్కోటెక్ బృందాలతోపాటు కంచన్బాగ్, హుమాయున్ నగర్ పోలీసులు ప్రత్యేక దాడులను కొనసాగించారు. రెండు వేర్వేరు కేసుల్లో కేరళకు చెందిన డ్రగ్స్ సరఫరా దారులతోపాటు మరో ముగ్గురు డ్రగ్స్ సరఫరాదారులను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.13లక్షల విలువగల 80 గ్రాముల ఏండీఏంఏ, 10 ఎల్ఎస్డీ, మూడు సెల్ఫోన్లు తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. నగర సీపీ సీవీ ఆనంద్ బంజారాహిల్స్లోని సీసీసీలో ఏర్పాటుచేసిన సమావేశంలో నిందితుల వివరాలను వెల్లడించారు. నాంపల్లికి చెందిన ఎండీ ఇమ్రాన్, చందానగర్కు చెందిన కె.నవీన్ గంజాకు అలవాటు పడ్డారు. ప్రయివేటు ఉద్యోగాలు చేసే వీరికి ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. ఈ క్రమంలో కేరళకు చెందిన నందకుమార్.. బెంగళూర్లో ఉంటూ డ్రగ్స్ సరఫరా చేస్తున్న విషయం తెలుసుకున్న నిందితులు అతన్ని సంప్రదించారు. నగరంలో డ్రగ్స్ సరఫరా



చేయాలని నిర్ణయించుకున్న వారు.. నందకుమార్ దగ్గర తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక ధరలకు నగరంలో విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న నార్కోటెక్ బృందాలు కంచన్బాగ్ పోలీసులతో ప్రత్యేక నిఘా వేశారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. ఇమ్రాన్పై నాంపల్లి తోపాటు తదితర పోలీస్స్టేషన్లలో కేసులున్నాయని, పలుసార్లు జైలుకెళ్లొచ్చాడని సీపీ తెలిపారు.

# కొత్త టీచర్ల నియామకపు తేదీ, వేతనాల చెల్లింపుపై స్పష్టత ఇవ్వాలి



హైదరాబాద్: రాష్ట్రంలో నూతన ఉపాధ్యాయుల ప్రథమ నియామకపు తేదీ, వేతనాల చెల్లింపుపై స్పష్టత ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి ఒక ప్రకటన విడుదల చేశారు. డీఎస్సీ-2024 ద్వారా నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయుల మొదటి నియామకపు తేదీపై స్పష్టతనిచ్చి వేతనాలు చెల్లించాలని విద్యాశాఖ అధికారులను కోరారు. ఈనెల తొమ్మిదిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా నియామక ఉత్తర్వులు ఇచ్చిన సందర్భంగా విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం ఈనెల పదో తేదీ నుంచి వేతనాలు చెల్లిస్తామంటూ ప్రకటించారని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు ఈనెల 10,11 తేదీల్లో డీఈవో కార్యాలయాల్లో రిపోర్టు చేశారని తెలిపారు. ఇదేనెల 15న కౌన్సెలింగ్ నిర్వహించి పాఠశాలలను కేటాయిస్తూ పోస్టింగ్ ఆర్డర్లను ఇచ్చారని పేర్కొన్నారు. ఆ ఉత్తర్వుల్లో ఈనెల పదో తేదీన విధుల్లో చేరినట్టు పేర్కొన్నారని వివరించారు. కానీ ఉపాధ్యాయులు పాఠశాల లేదా ఎంఆర్సీలో రిపోర్టు చేసిన తేదీని (అక్టోబర్ 16న లేదా ఆ తర్వాత తేదీ) మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామని కొందరు ప్రధానోపాధ్యాయులు /మండల విద్యాశాఖాధికారులు (ఎంఈవో) అంటున్నారని తెలిపారు. నూతన ఉపాధ్యాయులు విధుల్లో చేరిన కొన్ని పాఠశాలల్లో ఈనెల 15 వరకు బదిలీ అయిన ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈనెల పది నుంచి 15 వరకు నూతన ఉపాధ్యాయుల వేతనాలు ఎలా చెల్లించాలనే సందేహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఎంప్లాయీ ఐడీ కోసం దరఖాస్తు చేసిన సందర్భంలో ట్రెజరీ అధికారులు కూడా ఈనెల పదో తేదీని పాఠశాలల్లో చేరిన తేదీగా పరిగణించటం లేదని పేర్కొన్నారు. ఈ విషయమై ప్రభుత్వ శాఖలు లేదా అధికారుల మధ్య సమన్వయం లోపించినందున నూతన ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారని వివరించారు. కావున క్షేత్రస్థాయిలో నెలకొన్న ఈ గందరగోళాన్ని తొలగించటం కోసం నూతన ఉపాధ్యాయుల ప్రథమ నియామకం తేదీని ఈనెల పదిగా పరిగణించాలని కోరారు. అప్పటి నుంచి జిల్లాలో ఉన్న ఖాళీ పోస్టుల నుంచి వారికి వేతనాలు క్లెయిమ్ చేయటానికి ప్రొవిజన్ ఇవ్వాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారుల (డీఈవో)కు, ట్రెజరీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి, పాఠశాల విద్యాశాఖ సంచాలకులకు లేఖలు ఇచ్చామని తెలిపారు.

# సంగారెడ్డిలో.. సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలు

- తొలిసారి ఆతిథ్యమిస్తున్న మెతుకు సీమ
- మహాసభల నిర్వహణకు పార్టీ శ్రేణులు సన్నద్ధం
- నేడు పీఎస్ఆర్ గార్డెన్స్‌లో ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశం
- పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, చుక్క రాములు హాజరు
- మహాసభల జయప్రదం కోసం ప్రజలు సహకరించాలి: చుక్క రాములు



మెదక్: సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు సంగారెడ్డి జిల్లాలో జరగనున్నాయి. సీపీఐ(ఎం) చరిత్రలో తొలిసారిగా మెతుకు సీమ సంగారెడ్డి జిల్లాలో రాష్ట్ర మహాసభలు జరగనుండటంతో అత్యంత జయప్రదంగా నిర్వహించేందుకు ఆ పార్టీ శ్రేణులు సన్నద్ధమవుతున్నాయి. సంగారెడ్డి పట్టణంలోని పీఎస్ఆర్ గార్డెన్స్‌లో శనివారం రాష్ట్ర మహాసభల నిర్వహణ కోసం ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, చుక్క రాములు హాజరుకానున్నారు. సన్నాహక సమావేశానికి ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఉన్న సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు, సానుభూతిపరులు, కమ్యూనిస్టు అభిమానులు పెద్ద ఎత్తున తరలిరానున్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ మార్క్సిస్టు తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు 2025 జనవరి 25-28 తేదీల్లో సంగారెడ్డి పట్టణంలో నిర్వహించనున్నారు. గత మహాసభలు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో జరిగాయి. ప్రతి మూడేండ్లకోసారి పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా మహాసభ లు నిర్వహిస్తారు. శాఖ, మండల, ఏరియా, జిల్లా, రాష్ట్ర, అఖిల భారత స్థాయి మహాసభల్ని పూర్తి చేసుకొని రాబోయే మూడేండ్ల కాలంలో రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో పార్టీ చేపట్టాల్సిన కర్తవ్యాలను రూపొందిస్తారు. పీడిత వర్గాల పక్షాన చేపట్టాల్సిన పోరాటాలు, ఉద్యమాలు, ఆందోళనకు సంబంధించిన కార్యాచరణను ఖరారు చేస్తారు. అందులో భాగంగా ఇప్పటికే రాష్ట్రంలో సీపీఐ(ఎం) వివిధ స్థాయిల్లోని కమిటీల మహాసభలు జరుగుతున్నాయి. ఇప్పటికే కొన్ని జిల్లా మహాసభ లు కూడా పూర్తయ్యాయి. సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా 3వ మహాసభలు ఈ నెల 19,20 తేదీల్లో జహీరాబాద్ పట్టణంలో అత్యంత జయప్రదంగా నిర్వహించారు. సంగారెడ్డి జిల్లాలో కార్మిక, కర్షక, రైతాంగంతో పాటూ అన్ని రంగాలకు చెందిన ప్రజల సమస్యలపై అనేక ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్నారు. ప్రత్యామ్నాయ రాజకీయ విధానాలతో ప్రజా ఉద్యమాల ద్వారా పార్టీ మరింత విస్తరిస్తోంది. బలమైన ప్రజా పోరాటాలకు నాయకత్వం వహిస్తున్న సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కమిటీ రాష్ట్ర మహాసభలు జరిపేందుకు ఆతిథ్యమిస్తోంది.

# జగిత్యాల ఎమ్మెల్యే రాజకీయ వ్యభిచారి


- కాంగ్రెస్ వాళ్లు వాళ్లను వాళ్లే చంపుకుంటున్నారు
- సీఎం రేవంత్ రెడ్డి మోడీ నాయకత్వంలో పనిచేస్తున్నారు
- అమృత్ స్కీమ్‌లో రేవంత్ రెడ్డి బావమరిదికి రూ.1137 కోట్ల కాంట్రాక్టు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్



సిరిసిల్ల: "జగిత్యాల ఎమ్మెల్యే బీఆర్ఎస్‌కు రాజీనామా చేయలేదని చెబుతున్నాడు.. మరి గాడిదలు కాయడానికి రేవంత్ రెడ్డితో కండువా కప్పించుకున్నాడా.. పార్టీకి రాజీనామా చేయకుండా మరో పార్టీలో చేరితే.. ఒకరికి విడాకులు ఇవ్వకుండా మరొకరిని పెండ్లి చేసుకున్నట్టు.. దాన్ని వ్యభిచారం అంటారు. జగిత్యాల ఎమ్మెల్యే ఒక రాజకీయ వ్యభిచారి. పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలూ రాజకీయ వ్యభిచారులే" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రంగా వ్యాఖ్యానించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణమండపంలో తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) ఆధ్వర్యంలో నిర్వహించిన సెస్ వినియోగదారుల బహిరంగ విచారణలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. అనంతరం మీడియా ఎదుట ఆయన మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయింపులు జరుగుతున్నాయని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అంటుండగా, ఫిరాయింపులు జరగలేదని శ్రీధర్‌బాబు చెబుతున్నారని అన్నారు. పోలీసుల కుటుంబాలను పోలీసులే కొడుతున్నారని ఇంతకంటే సిగ్గుచేటు ఏమన్నా ఉంటుందా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తుతం ప్రధాని మోడీ నాయకత్వంలో పనిచేస్తున్నారన్నారు. అమృత్ స్కీమ్‌లో ముఖ్యమంత్రి బావమరిదికి రూ.1137 కోట్ల కాంట్రాక్టు ఇచ్చారని తాను చెబుతుంటే.. బీజేపీ నేతలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తన మీద ఏమైనా కేసులు పెట్టుకోవాలనుకుంటే ఏం పెట్టుకుంటారో పెట్టుకోండని, ఎందుకంటే ఇలాంటి కొత్త బిచ్చగాళ్లను ఎంతోమందిని చూశామని.. రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు నాయుడుతోనే కొట్లాడామని గుర్తుచేశారు. కేసులకు తాము భయపడబోమని చావుకు తెగించి తెలంగాణ ఉద్యమంలో కొట్లాడామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత విద్యుత్ పేరుతో ఉన్న విద్యుత్ కూడా లేకుండా చేస్తున్నదని, రూ.18500 కోట్ల అదనపు భారాన్ని రాష్ట్ర ప్రజలపై మోపే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వం విద్యుత్ బిల్లులు పెంచే ప్రతిపాదనను తిరస్కరిస్తున్నామని స్పష్టం చేశారు. విద్యుత్ సంస్థలపై గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలతో పదేండ్లు స్వర్ణయుగంగా మారిందని అన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే కరెంట్ కోతలు మొదలయ్యాయని తెలిపారు. దానికి తోడు ఇప్పుడు కరెంట్ చార్జీల వాతలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

# మందులకు, జీతాలకు కటకట

- బిల్లులు రాక ఈఎస్ఐ ఆస్పత్రుల విలవిల
- మూడేండ్ల నుంచి ఇదే పరిస్థితి
- భర్తీ కాని ఖాళీలు
- కార్మికులకు తప్పని కష్టాలు




హైదరాబాద్: కార్మికులకు సేవలందించాల్సిన ఈఎస్ఐ ఆస్పత్రులు సకాలంలో నిధులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. రాష్ట్రంలో 17 లక్షల మందికిపైగా ఈఎస్ఐ కార్డుదారులుండగా, వారి కుటుంబాలతో కలుపుకుని దాదాపు 80 లక్షల మంది ఉన్నారు. రాష్ట్రంలో ఈఎస్ఐ డైరెక్టరేట్ పరిధిలో 6 ఆస్పత్రులు, 70కి పైగా డిస్పెన్సరీలున్నాయి. ఆరోగ్య సంరక్షణ కోసం ఉద్దేశించిన ఈఎస్ఐ కాస్తా పెద్ద రోగిగా మారిపోయింది. మందులకు, పరికరాలకు, ఈఎస్ఐ అద్దె భవనాలకు సకాలంలో కిరాయి చెల్లించకపోవడం, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నెలల తరబడి జీతాలు పెండింగ్‌లో పెట్టడం వంటి సమస్యలన్నింటికీ రాష్ట్ర ఆర్థికశాఖ నుంచి సకాలంలో బిల్లులు క్లియర్ కాకపోవడమే కారణంగా కనిపిస్తున్నది. దీనికి తోడు ఈఎస్ఐలోని సీనియర్ ఉద్యోగులు దాచుకున్న జీపీఎఫ్ సొమ్మును కూడా పిల్లల వివాహాలు, ఇంటి నిర్మాణాలు తదితర కార్యక్రమాలు పెట్టుకుని దరఖాస్తు చేసుకుంటే అవి చెల్లించేందుకు కూడా నెలల తరబడి సమయం పడుతుండటం ఈఎస్ఐలో నెలకొన్న దుస్థితికి దర్పణం పడుతున్నది. రాష్ట్రంలో దీర్ఘకాలంగా పూర్తిస్థాయిలో భర్తీలు సైతం చేపట్టకపోవడంతో ఖాళీలు వెక్కిరిస్తున్నాయి. వైద్య, నర్సింగ్, పారామెడికల్, నాలుగో తరగతి ఉద్యోగుల్లో దాదాపు సగం వరకు ఖాళీలుండటంతో ఉన్నవారిపై పనిభారం షరామమూలుగా మారిపోయింది. ఈఎస్ఐసీ నిబంధనల మేరకు ప్రతి ఐపీకి (ఇన్సూర్డ్‌పర్సన్) ఏడాదికి రూ.2,600 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం వద్ద డిపాజిట్ చేస్తున్నది. ఈ మేరకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.284 కోట్లకు బడ్జెట్ అంచనాలను రూపొందించింది. తొలి ఆరు నెలలకుగానూ రూ.142 కోట్లను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వద్ద డిపాజిట్ చేసింది. ఇక్కడి నుంచి ఈఎస్ఐకు బిల్లుల క్లియరెన్స్‌లో జరుగుతున్న జాప్యం అంతిమంగా కార్మికుల ఆరోగ్య సేవలకు తీవ్ర ఆటంకంగా మారుతున్నది. ఈఎస్ఐకు మందులను సరఫరా చేసే పలు కంపెనీలు బిల్లుల రాక మందుల సరఫరాను నిలిపేశాయి. దీంతో అత్యవసర పరిస్థితి తలెత్తకుండా ఉండేందుకు కార్మికశాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని చేసిన ప్రయత్నాలతో రూ.12 కోట్ల పెండింగ్ బిల్లులను క్లియర్ చేయడంతో కొంత మేర సమస్య పరిష్కారమైంది. అయినప్పటికీ ఇంకా రూ.15 నుంచి రూ.16 కోట్ల వరకు చెల్లింపులు చేయాల్సి ఉందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నెలల తరబడి జీతాలు రాకపోవడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి జరుగుతున్న జాప్యమే కారణమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ముర్కుక్ పోలీసు గృహ సముదాయాన్ని పరిశీలించిన కలెక్టర్

సిద్దిపేట: మర్కుక్ మండల కేంద్రంలోగల పోలిస్ గృహ సముదాయా లను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, పోలీస్ కమిషనర్ ఆఫ్ పోలిస్ డా. బి. అనురాధ తో కలిసి క్షేత్ర స్థాయిలో సందర్శించారు. కొంతకాలంగా ఈ పోలిస్ గృహ సముదాయం వాడకం లేని కారణంగా దీనిని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మరియు కళశాలగా మార్చేందుకు కావాల్సిన మార్పుల గుర్చి సోషల్ వెల్ఫేర్, పోలిస్, రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ.... పోలిస్ డిపార్ట్మెంట్ కి సంభందించిన గృహ సముదాయం లో ఉమెన్ బారెక్స్, మెన్ బారెక్స్, స్టాప్ క్వార్టర్స్ గదులతో పాటు అదనంగా కావలసిన ఇతరత్రా పనులు చేసి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్ కు అందించడానికి వారి యొక్క రిక్వైర్మెంట్ ఎం కావాలో తెలుసుకోవడానికి జిల్లా యంత్రాంగం క్షేత్ర స్థాయిలో పరిశీలించామని అన్నారు. కొండపాక మండలంలోని అద్దె భవనంలో ప్రస్తుతం కొనసాగుతున్న రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్ పర్మనెంట్ గా దాదాపు 600 మంది విద్యార్థులతో నడపడానికి కావాల్సిన వసతులు అందించి త్వరలోనే ఇక్కడికి షిఫ్ట్ అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్ వెల్ఫేర్ వాళ్లు కోరిన విధంగా టాయిలెట్లు, సంపు నిర్మాణం,మిగిలిన రిక్వైర్మెంట్ ఏమైనా ఉన్నా ఇంజ నీర్ డిపార్ట్మెంట్ వారికి త్వరగా ఎస్టిమేట్ వెసి వర్క్ కంప్లీట్ చేయవలసిం దిగా తెలియజేశామని, ఈ చుట్టుపక్కల ఉన్న ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్, పోలీస్ స్టేషన్, గెస్ట్‌హౌస్‌లను వాటికి కావాల్సిన బెస్ట్ఇన్ఫ్రాస్ట్రక్చర్‌తో కుడిన డెవలప్మెంట్ ను అందించేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలిం చడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, గజ్వేల్ ఆర్డిఓ బన్సీలాల్, సోషల్ వెల్ఫేర్ జోనల్ అధికారి ప్రత్యూష, గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, ప్రిన్సిపల్ సవిత, గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ పూర్ణచందర్, మర్కుక్ ఎస్ఐ దామోదర్, మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పత్తి కొనుగోళ్లలో ప్రతిష్టంభన

- మార్కెట్‌లో అన్నదాతకు దక్కని మద్దతు ధర తేమపై పేచీతో తొలిరోజే నిలిచిన కొనుగోళ్లు
- ముందుకురాని వ్యాపారులు, అధికారులు
- ఆదిలాబాద్, వరంగల్ ఎనుమాముల మార్కెట్లలో రైతుల ఆందోళన




ఆదిలాబాద్: ఆదిలాబాద్, వరంగల్‌లలో పత్తి కొనుగోళ్లలో ప్రతిష్టంభన నెలకొంది. మార్కెట్‌లో కనీసం ప్రభుత్వ మద్ధతు ధర కూడా దక్కకపోవడంతో అన్నదాతల ఆశలు ఆవిరయ్యాయి. వ్యాపారులు, అధికారుల తీరుతో ఆక్రోశం వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు. పత్తిలో తేమ అధికంగా ఉందని కొనుగోళ్లకు సీసీఐ నిరాకరించడం, వ్యాపారులు ప్రభుత్వ మద్ధతు ధర కంటే తక్కువగా నిర్ణయించడంతో ..పత్తితో మార్కెట్‌కు వచ్చిన అన్నదాతలు అగచాట్లు పడాల్సిన పరిస్థితి తలెత్తింది. ఆదిలాబాద్ జిల్లాలో కొనుగోళ్లు ప్రారంభించిన తొలిరోజే పత్తి విక్రయాలకు అంతరాయం ఏర్పడింది. జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆధ్వర్యంలో శుక్రవారం అధికారులు, వ్యాపారులు, రైతుల సమక్షంలో పత్తి కొనుగోళ్లు ప్రారంభించారు. సీసీఐ మద్ధతు ధర క్వింటాల్‌కు రూ.7521 ఉండగా.. ప్రయివేటు వ్యాపారులు తొలుత రూ.6900 నుంచి ప్రారంభించి రూ.7150 వద్ద ముగించారు. దాంతో ప్రభుత్వం కల్పిస్తున్న మద్ధతు ధర కూడా వ్యాపారులు కల్పించకపోవడంతో రైతులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అయినప్పటికీ కాంటాల వద్ద పూజలు నిర్వహించి కొనుగోళ్లను ప్రారంభించారు. అనంతరం మొదటి ట్రాక్టర్‌లో పత్తిని తేమ పరికరంతో నాలుగు వైపులా పరిశీలించగా.. ఒక్కో భాగంలో ఒక్కో రీతిలో చూపించింది. అధికంగా 50 శాతం చూపించడంతో సీసీఐ అధికారులు కొనుగోలుకు నిరాకరించారు. నిబంధనల ప్రకారం 8 నుంచి 12శాతం లోపు తేమ ఉంటేనే కొనుగోలు చేస్తామని, అంతకుమించితే కొనుగోలు చేయడం కుదరదని స్పష్టం చేశారు. ఇక ప్రయివేటు వ్యాపారులు ధర తక్కువగా నిర్ణయించడంతో రైతులు విక్రయించేందుకు ముందుకు రాలేదు.

# చేసిన పనికి డబ్బులడిగారని మైనర్లపై దాడి

- బంగారం షాపు యాజమాన్యం ఘాతుకం
- మేడిపల్లి పీఎస్ పరిధిలో ఘటన



బోడుప్పల్: చేసిన పనికి డబ్బులడిగితే తోటి మనుషులనే విచక్షణ కోల్పోయి ఇద్దరు మైనర్లపై ఎనిమిది మంది మూకుమ్మడిగా దాడి చేశారు. ఈ ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి పీఎస్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. సీఐ ఆర్ గోవింద్ రెడ్డి, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని బోడుప్పల్ కార్పొరేషన్ పరిధి ప్రధాన మార్గంలో ఉన్న మంగళ్ గణేష్ జ్యువెల్లరీ షాపు పై అంతస్తులో నివాసం ఉంటూ అదే భవనం వాచ్‌మెన్‌గా 16 ఏండ్ల బీస్తా పీరం, 14 ఏండ్ల పారోజ్ పనిచేస్తున్నారు. యాజమాన్యాన్ని చేసిన పనికి డబ్బులడిగారు. అయితే వారిపై దొంగతనం ముద్ర వేసి జ్యువెలరీ షాపు నిర్వాహకులైన ముఖేష్ సింగ్ చౌదరి, అర్జున్ సింగ్ చౌదరి, మనీష్, గజేందర్, చెన్నారాం, రాకేష్, రాజేష్, రామేష్ విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరిచారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. దాడి చేసిన వారిని అదుపులోకి తీసుకుని, గాయపడిన ఇద్దరిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# జెఈఈలో ఫెయిల్.. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని




న్యూఢిల్లీ : జెఈఈ పరీక్షలో ఫెయిల్ అయిన కారణంగా ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన దేశ రాజధాని ఢిల్లీలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళితే.. ఢిల్లీలోని జామియా నగర్‌లో నివాసం ఉండే 17 ఏళ్ల బాలిక జెఈఈ ఎంట్రన్స్ పరీక్షలు రాసింది. అయితే ఈ ఎగ్జామ్స్‌లో విద్యార్థిని ఉత్తీర్ణత సాధించలేకపోయింది. దీంతో మనస్తాపం చెందిన ఆ విద్యార్థిని తాను ఉంటున్న బిల్డింగ్‌పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. తాను ఆత్మహత్య చేసుకోబోయే ముందు జెఈఈలో ఉత్తీర్ణత సాధించనందుకు తల్లిదండ్రులను క్షమాపణలు కోరుతూ సూసూడ్ నోట్ రాసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విద్యార్థిని బిల్డింగ్‌పై నుంచి దూకిన దృశ్యాలకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

# ఢిల్లీలో డేంజర్ బెల్స్...

న్యూఢిల్లీ: ఢిల్లీలో కాలుష్య స్థాయి మరింత ప్రాణాంతకంగా మారింది. కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరడంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలుష్య తీవ్రతతో కళ్ల మంటలు, గొంతు నొప్పి, ఊపిరి తీసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో పంట వ్యర్థాల దహనంతో ఢిల్లీని కాలుష్యం కమ్మేస్తోంది.ఢిల్లీలో కాలుష్యాన్ని నియంత్రించేందుకు గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ స్టేజ్ 2 ను అమలు చేస్తోంది అక్కడి ప్రభుత్వం. కాలుష్యాన్ని నియంత్రించడానికి గ్రీన్ వార్ రూమ్ ను ఏర్పాటు చేసిన ఢిల్లీ ప్రభుత్వం.. ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద రెడ్ లైట్ ఆన్, వెహికల్ ఆఫ్ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని కోరుతోంది. ఇందుకోసం వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించి ప్రజా రవాణాను వినియోగించుకోవాలని సూచించింది ప్రభుత్వం.ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలో కొనసాగుతోంది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ పైన సగటున 349 పాయింట్లుగా కాలుష్యం తీవ్రత నమోదు కావడం జరిగింది. ఈ తరహా పరిస్థితులు మరికొద్ది రోజులు పాటు కొనసాగుతాయని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో పంట వ్యర్థాల దహనంతో అక్కడి నుంచి వచ్చే పొగ, దుమ్ము, ధూళి కాలుష్యం అంతా ఢిల్లీని కమ్మేస్తోంది. ఢిల్లీలో విండ్ స్పీడ్ లేకపోవడం, పొగ మంచు కురుస్తుండటం, శీతాకాలం ప్రారంభం అవుతుండటంతో ఈ ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. పొగ, దుమ్ము, ధూళి, కాలుష్యం అంతా కూడా గాలిలోనే నిలిచిపోయి కాలుష్యం తీవ్రత అనేది అధికంగా నమోదవుతున్న పరిస్థితి ఉంది.ప్రపంచంలోనే కాలుష్య ప్రభావిత నగరాల్లో ఢిల్లీ ముందు వరుసలో ఉన్న పరిస్థితి. ఈ పరిస్థితుల్లో ఢిల్లీ ప్రజానికం తీవ్ర అనారోగ్య సమస్యలకు గురయ్యే అవకాశం కనిపిస్తోంది.ముఖ్యంగా కళ్ల మంటలు, దగ్గు, గొంతు నిప్పి, శ్వాస కోశ సంబంధ సమస్యలు.. కాలుష్య తీవ్రత అధికంగా ఉ ఒడటం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితి.ఉదయం మార్నింగ్ వాక్స్ వెళ్లలేని పరిస్థితి.విజిబులిటీ గణనీయంగా పడిపోతున్న పరిస్థితి ఉ ంది.దుమ్ము, ధూళి కణాలు గాలలోనే నిలిచిఉండటంతో శ్వాస తీసుకోవడానికి కూడా ఇబ్బందికర పరిస్థితులు ఢిల్లీలో నెలకొన్నాయి. కాలుష్యాన్ని కట్టడి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా.. పూర్తి స్థాయిలో అమలు కాకపోవడంతో కాలుష్య తీవ్రత ప్రతీ ఏడాది శీతాకాలం సమయానికి ఢిల్లీ వాసులు కొంత ఇబ్బందులు పడుతున్న పరిస్థితి.

# పోలీస్ స్టేషన్ లో ప్లేయింగ్ జోన్

నిజామాబాద్: కామారెడ్డి పోలీసులు.. ఇతర జిల్లాల అధికారులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. వినూత్న ఆలోచనలతో ప్రజల మన్ననలు పొందుతున్నారు. చిన్నారులను ప్రోత్సహించడమే కాకుండా.. ఏకంగా పోలీస్ స్టేషన్‌లో ప్లేయింగ్ జోన్ ఏర్పాటు చేశారు. ఠాణాను పచ్చదనంతో నింపేశారు.పోలీస్ స్టేషన్.. చాలా బిజీబిజీగా ఉంటుంది. ఎవరి పనుల్లో వారు నిమగ్నమై పోతారు. కొందరు ఏడుస్తూ కనిపిస్తారు. మరికొందరు బాధతో కూర్చుంటారు. ఇంకొందరు భయంతో వణికిపోతారు. వీటికి కారణాలు ఏమైనా.. పోలీస్ స్టేషన్ అంటనే చిన్నారులు భయపడే పరిస్థితి ఉంటుంది. పోలీస్ స్టేషన్‌లోకి వెళ్లాలంటే చిన్నారులు వణికిపోతారు. అలాంటి పరిస్థితుల్లో మార్పు తీసుకొచ్చారు కామారెడ్డి పోలీసులు.కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు దారులు, కక్షిదారులతో వచ్చే వారి పిల్లలు సేదతీరేలా ఏర్పాట్లు చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో చిల్డ్రన్ ప్లేయింగ్ జోన్ నిర్మించారు. ఈ చిల్డ్రన్ ప్లేయింగ్ జోన్‌లో పచ్చదనంతో నిండిన ఉద్యానవనం.. పిల్లల ఆట వస్తువులను ఏర్పాటు చేశారు. చిన్నారులకు మానసిక ఉల్లాసాన్ని నింపుతున్నారు. పోలీస్ స్టేషన్ అంటే భయం లేకుండా వచ్చేలా చేస్తున్నారు.కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి వినూత్నంగా ఆలోచిస్తున్నారు. సీఐ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గొల్లవాడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పోలీసులు అందంగా తీర్చిదిద్దారు. స్కూలు బిల్డింగ్‌కు రంగులు వేయించారు. విద్యార్థులు కూర్చోవడానికి కుర్చీలను అందించారు. పుస్తకాలను ఉచితంగా ఇచ్చారు. పాఠశాల ఆవరణమంతా జాతీయ నాయకులు, శాస్త్రవేత్తల సందేశాలు, సందేశాత్మక చిత్రాలు గీయించారు.'నేటి బాలలే రేపటి పౌరులు అని మన జాతీయ నాయకులు చెప్పారు. అందుకే పిల్లల మనసుకు నేరం మరకలు అంటొద్దని ప్రయత్నిస్తాను. చిన్నారుల పోలీస్ స్టేషన్‌లో ప్లేయింగ్ జోన్ ఏర్పాటు చేయించాం. సామాజిక బాధ్యతగా చిన్నారుల కోసం వివిధ కార్యక్రమాలు చేపడుతున్నా. మా కుటుంబ సభ్యుల పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకొని..గొల్లవాడ పాఠశాల బాగుకోసం కొంత ఖర్చు చేశాను' అని సీఐ చంద్రశేఖర్ రెడ్డి వ్యాఖ్యానించారు.కేవలం ఈ విషయాల్లోనే కాదు.. ఫిర్యాదులు స్వీకరించడం, దర్యాప్తు చేయడంలోనూ కామారెడ్డి పోలీసులు ఆదర్శంగా నిలుస్తున్నారు. కేసులు, సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్నారు. ఆపద అంటే ఆలోచించకుండా దూసుకెళ్తున్నారు. ముఖ్యంగా చిన్నారులు, విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు చేపడుతూ.. ఠాణాల పోలీసులకు ఆదర్శంగా నిలుస్తారు.

# డిసెంబర్ నాటికి హైడ్రోజన్ ట్రైన్స్

బెంగళూరు: భారతలో రైల్వే వ్యవస్థ ప్రపంచంలో ఐదో స్థానంలో ఉంది. అతిపెద్ద రైల్వే వ్యవస్థ శతాబ్దాల క్రితమే భారత్‌లో ఏర్పడింది. బ్రిటిష్ పాలనలోనే రైలు మార్గాల నిర్మాణం జరిగింది. విస్తరణ, ఆధునికీకరణతో కొత్త పుంతలు తొక్కుతోంది.మారుతున్న కాలానికి అనుగుణంగా భారత రైల్వే కూడా మార్పులు చేస్తోంది. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ఎప్పటికప్పుడు రైళ్లను, ట్రాక్‌ను ఆధునికీకరిస్తోంది. ఇందులో భాగంగానే ఇటీవల సెమీ స్పీడ్ రైళ్లను ప్రారంభించింది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన వందే భారత్ రైళ్లను పట్టాలెక్కించింది. వీటితో దేశంలోని ప్రధాన నగరాల మధ్య ప్రయాణ సమయం బాగా తగ్గింది. తాజాగా మరో అద్భుతమైన ప్రాజెక్టుకు భారత రైల్వే సంస్థ శ్రీకారం చుట్టింది. ఈ ఏడాది చివరి నాటికి తొలి హైడ్రోజన్ రైలును పట్టాలెక్కించేందుకు కసరత్తు చేస్తోంది. ఈ రైలును హర్యానాలోని జింద్ నుంచి సోనిపట్ వరకు నడిపేలా ప్రణాళిక సిద్ధం చేసింది. హైడ్రోజన్ ఫర్ హెరిటేజ్ ప్రోగ్రాంలో భాగంగా దశల వారీగా 35 హైడ్రోజన్ రైళ్లను ప్రవేశపెట్టాలని భావిస్తోంది. ఈ క్రమంలో జర్మనీకి చెందిన టీయూవీ?ఎస్‌యూడీ సంస్థ రైతు భద్రతకు సంబంధించిన సేఫ్టీ ఆడిట్ నిర్వహించేందుకు సిద్ధమైంది.హైడ్రోజన్ రైలును పట్టాలు ఎక్కించేందుకు భారత రైల్వ భారీగా ఖర్చు చేస్తోంది. ఒక్కో యూనిట్‌కు రూ.10 కోట్లకుపైగా ఖర్చవుతుందని సమాచారం. ఒక్కో రైలుకు సుమారు రూ.80 కోట్ల వరకు ఖర్చవుతుందని అధికారులు పేర్కొంటున్నారు. దీని గ్రాండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను సిద్ధం చేయడానికి రూ.70 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇప్పటికే సిస్టమ్ ఇంటిగ్రేటెడ్ యూనిట్ బ్యాటరీ, రెండు ఇంధన యూనిట్లను విజయవంతంగా పరీక్షించినట్లు అధికారులు తెలిపారు. మొదటి రైలు నమూనాను హరాయనాలోని 89 కిలోమీటర్ల జింద్?సోనిపట్ మార్గంలో పరీక్షిస్తున్నారు. ప్రస్తుతం చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో ఇంటిగ్రేషన్ పనులు జరుగుతున్నాయి.ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా నాలుగు దేశాల్లో హైడ్రోజన్ రైళ్లు నడుస్తున్నాయి. జర్మనీ, ఫ్రాన్స్, స్వీడన్, చైనాలో హైడ్రోజన్ రైళ్లు ఉండగా, భారత్ ఈ జాబితాలో ఐదో దేశంగా చేరనుంది. ఫ్రెంచ్ కంపెనీ తొలిసారిగా హైడ్రోజన్ రైలును సిద్ధం చేసింది. 2018 నుంచి ఫ్రాన్స్‌లో ఈ హైడ్రోజన్ రైలు నడుస్తోంది. భారత్‌లో మాత్రం మొట్టమొదటి రైలు ఈ ఏడాది చివరకు పట్టాలెక్కనుంది. హర్యానాలో నడిచే ఈ రైళ్లకు జింద్‌లో ఉన్న 1 ఎండబ్ల్యూ పాలిమర్ ఎలక్ట్రోలైట్ మెమ్బ్రేన్ ఎలక్ట్రోలైజర్ నుంచి హైడ్రోజన్ అందిస్తారు. అక్కడ రోజుకు దాదాపు 430 కిలోల హైడ్రోజన్ ఉత్పత్తి అవుతుంది. 3 వేల కిలోల హైడ్రోజన్ నిల్వ సామర్థ్యం కూడా ఉంది. సాధారణ రైలులో ఉండే ఇంజన్ స్థానంలో ఈ రైలులో హైక్ష6డోజన్ ఇంధన కణాలు ఉంటాయి. నీటితో నడిచే ఈ రైళ్లు కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ లేదా పార్టిక్యులేట్ మ్యాటర్ వంటి కాలుష్య కారరాలను విడుదల చేయవు.ఇక హైడ్రోజన్ రైలు నాలుగు కోచ్‌లు ఉంటాయి. నీలగిరి మౌంటైన్ రైల్వే, డార్జిలింగ్ హిమాలయన్ కల్కా సిమ్లా రైల్వే, కాంగ్రా వ్యాలీ, బిల్మోరా వాఘై, హర్వార్ దేవ్‌గర్ మదారియా మార్గాల్లో ఈ రైలును నడిపేందుకు రైల్వే శాఖ ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ రైలు వేగం గంటకు 140 కిలోమీటర్లు ఉంటుందని అంచనా. డీజిల్ ఇంజిన్‌తో పోలిస్తే హైడ్రోజన్ రైలును నడిపేందుకు ఎక్కువ ఖర్చవుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. కిలో గ్రీన్ హైడ్రోజన్‌కు దాదాపు రూ.492 ఖర్చవుతుంది. డీజిల్ రైలుకన్నా 27 శాతం ఇంధన ఖర్చు ఎక్కువ అని నిపుణులు పేర్కొంటున్నారు.

# ఆర్టీసీలో సగం అద్దె వాహనాలే..

అదిలాబాద్: తెలంగాణ ఆర్టీసీ సిబ్బంది.. డొక్కు బస్సులతో ఇబ్బందులు పడుతున్నారు. బస్సులు పాతవి కావడం, నిర్వహణ సరిగా లేకపోవడంతో.. ఎక్కడపడితే అక్కడే ఆగిపోతున్నాయి. ఫలితంగా అటు ప్రయాణికులు, ఇటు సిబ్బంది తిప్పలు పడుతున్నారు. కొత్త బస్సులు సమకూర్చాలని కోరుతున్నారు.తెలంగాణలోని ఆర్టీసీ బస్సులు చాలావరకు పాతబడ్డాయి. వాటితోనే సంస్థ నెట్టుకొస్తుందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. డొక్కు బస్సుల్లో ప్రయాణం ఇబ్బందిగా ఉందని ప్రయాణికులు చెబుతున్నారు. పాత బస్సులను నడపటం కష్టంగా ఉందని సిబ్బంది వాపోతున్నారు. పాత బస్సుల స్థానంలో కొత్తవి సమకూర్చాలని డిమాండ్ చేస్తున్నారు.ఉదాహరణకు.. ఆదిలాబాద్ రీజియన్‌లోని 6 డిపోలు ఉన్నాయి. మొత్తం 620 బస్సులున్నాయి. వాటిల్లో 311 అద్దె బస్సులే ఉన్నాయి. 309 బస్సులు ఆర్టీసీవి. ఆర్టీఏ నిబంధనల ప్రకారం.. 15 ఏళ్లు దాటినా.. 13 లక్షల కిలోమీటర్ల వరకు తిరిగిన బస్సులను వినియోగించొద్దు. కానీ.. ఈ నిబంధనలు ఆర్టీసీలో అమలు కావటం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.కేవలం ఆదిలాబాద్ రీజియన్ పరిధిలోనే 16 లక్షల కిలోమీటర్ల దాటిన బస్సులు 70 ఉన్నాయి. వాటినే ఇంకా తిప్పుతూనే ఉన్నారు. 30 నుంచి 40 బస్సులను స్క్రాప్‌కు పంపించాల్సి ఉన్నా.. కొత్త బస్సుల్లేక.. పాత వాటినే రోడ్లపైకి ఎక్కిస్తున్నారు. ఇక అద్దె బస్సుల పరిస్థితి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిచేదు.భైంసా డిపో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఈ డిపో పరిధిలోని బస్సులన్నీ పాతవేనని సిబ్బంది చెబుతున్నారు. 32 బస్సులు ఉండగా.. వాటిలో 30 పాతవేనని వాపోతున్నారు. మంగళవారం రాత్రి కూడా భైంసా బస్టాండు దాటకుండానే ఓ బస్సు నిలిచిపోయింది. మెకానిక్‌లు వచ్చి మరమ్మతులు చేశారు. సాయంత్రం 6 వరకే విధులు నిర్వహించాల్సిన మహిళా కండక్టర్.. రాత్రి 9:30 గంటలకు ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చి ఇంటికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.కేవలం ఆదిలాబాద్ రీజియన్ మాత్రమే కాదు.. ఇతర జిల్లాల్లోనూ పరిస్థితి ఇలాగే ఉంది. వరంగల్, ఖమ్మం, నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాల్లోనూ ఇలాంటి పరిస్థితులే ఉన్నాయి. సంస్థ పాత బస్సులను స్కాప్‌కు పంపించి.. కొత్త బస్సులను ఇవ్వాలని డిపోల అధికారులు కోరుతున్నారు. పాత బస్సులను ఇలాగే కొనసాగిస్తే.. ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగులు చెబుతున్నారు.

# పోలీస్ అమరుల త్యాగాలు చిరస్మరణీయం

రాజన్న సిరిసిల్ల: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలాలో భాగంగా జిల్లా పోలీస్,17 బెటాలియన్ సంయుక్తంగా నిర్వహించిన బైక్ ర్యాలీలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ 17 బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. సిరిసిల్ల పట్టణంలో పట్టణ పోలీస్ స్టేషన్ నుండి గాంధీ,అంబేద్కర్, కొత్త బస్టాండ్, నేతన్న చౌరస్తా నుండి గాంధీ చౌక్ మీదుగా ఎస్పీ క్యాంపు కార్యాలయం వరకు ఉత్సాహంగా సాగిన బైక్ ర్యాలీ. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ప్రజా రక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో నిబద్ధతతో విధి నిర్వహణ చేస్తూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ముందుకు సాగుతున్న పోలీసుల కృషి అభినందనీయమని, ప్రజా క్షేమం కోసం పనిచేస్తూ అమరులైన వారి త్యాగాలను స్మరించుకునేలా ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామని,అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలతో మరింత మమేకం అవుతూ వారి మన్నలను పొందేలా విధులు నిర్వహిస్తున్నామని, పోలీస్ అమరవీరుల త్యాగాలు స్మరిస్తూ వారి ఆశయ సాధన కోసం సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు. ప్రతి ద్విచక్ర వాహన దారుడు తన స్వీయ రక్షణతో పాటు తన కుటుంబ క్షేమం కోసం హెల్మెట్ తప్పక ధరించాలని, వాహనదారులు ట్రాఫిక్–రోడ్డు భద్రత నియమాలు పాటించాలని,వాహనదారులు చేసే చిన్న చిన్న తప్పిదాల వాళ్ళ జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా వాహనదారులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం తనవంతు బాధ్యత గుర్తించాల్సిన అవసరం ఉందని,రోడ్డు ప్రమాదాల్లో అధికంగా తలకు గాయం కావడం వలన వాహనదారులు మరణించడం జరుగుతోందని,ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పని సరిగా ధరించి వాహనం నడపాలని ఎస్పీ కోరారు.

# పోలీసులే నిందితులైతే...

వరంగల్: ఉమ్మడి వరంగల్ జిల్లా పోలీసులు ఇప్పుడు తెలంగాణలో హాట్ టాపిక్‌గా మారారు. ఏకంగా పోలీస్ ఇన్స్‌పెక్టర్ పైనే పోక్సో కేసు నమోదు కావడం సంచలనంగా మారింది. ఇప్పుడే కాదు.. గతంలోనూ జిల్లాలో పనిచేసిన కొందరు అధికారులపై ఆరోపణలు ఉన్నాయి. కొంతమంది చేసే తప్పుడు పనుల కారణంగా.. మొత్తం డిపార్ట్‌మెంట్‌కు చెడ్డపేరు వస్తోందని పోలీసులే చర్చించుకుంటున్నారు. కేవలం ఈ ఒక్క ఏడాదిలోనే 5 ఘటనలు జరిగాయి.

1.వరంగల్ నగరంలోని ఓ అపార్ట్ మెంట్లో నివసిస్తున్న పోలీస్ ఇన్స్ట్రక్టర్ రవికుమార్.. అదే ప్రాంతంలో ఉంటున్న ఓ బాలికపై కన్నేశాడు. అత్యాచార యత్నానికి ఒడిగట్టాడు. గమనించిన బాలిక.. తప్పించుకుని తల్లికి విషయం చెప్పింది. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కాజీపేట పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు

2.కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన ఎస్సై అనిల్.. మరో ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగిని వేధించాడు. ఆ ఉద్యోగిని భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

3.జయశంకర్ భూపాల్‌పల్లి జిల్లాలో పనిచేస్తున్న సీఐ సంపత్.. కేయూ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఆమె కూతురుపైనా అత్యాచారం చేయడంతో.. పోలీసులు కేసు నమోదు చేశారు.

4.గతేడాది పోలీసు కమిషనరేట్ పరిధిలో పని చేస్తున్న ఓ ఇన్‌స్పెక్టర్, మహిళ ఎస్సైతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. భర్త ఫిర్యాదుతో విచారణ చేసిన అధికారులు..ఇన్‌స్పెక్టర్, ఎస్సై ఇద్దరిని సస్పెండ్ చేశారు.

5.పోలీసు శాఖలోని వేరే విభాగంలో పనిచేస్తున్న ఓ సీఐ.. చింతగట్టు సమీపంలో గెస్ట్ హౌజ్‌లో మహిళతో ఉన్నట్లు సమాచారం వచ్చింది. దీంతో పోలీసులు అక్కడికి వెళ్లేసరికి మహిళను తప్పించాడు. పోలీసులు దీనిపై విచారణ చేసి ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చారు. ఇలా పోలీసు శాఖలోనే వరుస ఘటనలు వెలుగు చూస్తుండడంతో.. సామాన్యులు పోలీస్ స్టేషన్‌లకు వచ్చి ఫిర్యాదులు చేసేందుకు భయపడుతున్నారు. పోలీసు ఉన్నతాధికారులు పరిస్థితిని చక్కదిద్దాలని కోరుతున్నారు. ఇటు తాజా ఘటనను పోలీస్ శాఖ సీరియస్‌గా తీసుకున్నట్టు తెలుస్తోంది. కఠిన చర్యలకు ఉపక్రమించే అవకాశం ఉందని ఏసీపీ స్థాయి అధికారి చెప్పారు.

# కేటీఆర్ నోటీసులతో జవాబులు

హైదరాబాద్: నేను ఎవరినైనా అనొచ్చు.. కానీ నన్నెవరూ అనొద్దు.. మాజీ మంత్రి కేటీఆర్ ఫార్ములా ఇదేనా. అంటే ప్రత్యర్థుల నుంచి అవునన్న సమాధానమే వస్తోంది. ఎందుకంటే గతంలో కేటీఆర్ చాలా సార్లు నోరు జారారు. మొన్నటికి మొన్న ఆర్టీసీ బస్సుల్లో మహిళలు బ్రేక్ డ్యాన్సులు వేసుకోవాలన్నారు. మహిళా కమిషన్ ఆగ్రహానికి గురయ్యారు. విచారణకూ హాజరై వివరణ ఇచ్చుకున్నారు. అంతకు ముందు అసెంబ్లీ సమావేశాల్లో సీఎంను ఏకవచనంతోనూ పిలిచి ఆ తర్వాత మాటలు వెనక్కు తీసుకున్నారుకొత్తగా తనపై విమర్శలు చేసేవారిపై లీగల్ నోటీసులు సంధిస్తున్నారు. ప్రతి విమర్శలకు 'నోటి'ని కాకుండా నోటీసులనే నమ్ముకుంటున్నారు. అంతకు ముందు మంత్రి కొండా సురేఖ విషయంలోనూ అదే చేశారు. తాజాగా కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన కామెంట్లపైనా లీగల్ నోటీసులనే నమ్ముకున్నారు. వారంలో క్షమాపణ చెప్పకపోతే చట్టప్రకారం చర్యలు తప్పవంటూ కౌంటర్ ఇచ్చుకునే ప్రయత్నం చేశారు.రాజకీయం అన్నాక విమర్శలు ప్రతివిమర్శలు కామన్. అంత మాత్రాన లీగల్ నోటీసులతో నోరు మూయిస్తానంటే ఎవరైనా బెదురుతారా? అందుకే బండి సంజయ్ కూడా కౌంటర్ నోటీసులు ఇస్తానంటున్నారు. ఇంతకీ కేటీఆర్ లీగల్ నోటీసులతో రాజకీయ అపరిపక్వత బయటపెట్టుకుంటున్నారా? దీనిపై రాజకీయ విశ్లేషకులు ఏమంటున్నారో చూద్దాం.బండి సంజయ్ చదువుకున్నది లేదు. ఎప్పుడైనా పరీక్షలు రాశాడా? ఆయనకు తెలిసిందేమీ లేదు. చెప్పినా అర్థం కూడా కాదు. పేపర్ లీకులే ఆయనకు తెలుసు" గ్రూప్ వన్ అభ్యర్థులకు మద్దతుగా కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన ఆందోళనకు కౌంటర్ ఇస్తూ కేటీఆర్ చేసిన కామెంట్లు ఇవి. సో మొదట వ్యక్తిగతంగా కామెంట్స్ చేసింది కేటీఆర్. ఆయన ఉన్నది ప్రతిపక్షంలో. అవతల ఉన్న నాయకుడు కేంద్రంలో అధికార పక్షంలో ఉన్నారు. పైగా కేంద్ర హోంశాఖ సహాయమంత్రి. ఊరుకుంటారా.. ఇష్యూ పర్సనల్ దాకా వెళ్లడంతో ఊగిపోయారు. అంతే పర్సనల్ గా కేటీఆర్ పై కామెంట్లు చేశారు. ఇంకా ఎక్కువ మాట్లాడితే చీకటి జీవితం బయటపెడుతానని ఘాటు వార్నింగ్ కూడా ఇచ్చారుసో పర్సనల్ అటాకింగ్స్ తో ఇద్దరి మధ్య రాజకీయం వేడెక్కింది. మాటకు మాట, సవాల్ కు ప్రతిసవాల్ జరిగిపోయాయి. నిజానికి రాజకీయాల్లో ఇలాంటి డైలాగ్ లు విసురుకోవడం, విమర్శలు చేసుకోవడం ఈ రోజుల్లో కామన్ అయ్యాయి. ఎలా చూసుకున్నా ఇష్యూ అక్కడికి ఆగిపోవాలి. కానీ అక్కడే అసలు ట్విస్ట్ మొదలైంది. సీన్ కట్ చేస్తే కేటీఆర్.. కేంద్రమంత్రి బండి సంజయ్ కు లీగల్ నోటీసులు పంపారు. తన పరువుకు భంగం కలిగించేలా బండి సంజయ్ మాట్లాడారని నోటీసుల్లో కేటీఆర్ పేర్కొన్నారు. డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్, రేవంత్ తో కలిసిపోయానన్న వ్యాఖ్యలను నిరూపించాలన్నారు. వారం రోజుల్లోగా తనకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని.. లేదంటే న్యాయపరమైన చర్యలు తప్పవని బండి సంజయ్‌ను కేటీఆర్ హెచ్చరించారు.అంతకు ముందు రాష్ట్ర మంత్రి కొండా సురేఖ చేసిన కామెంట్స్ పై పరువు నష్టం దావా కూడా వేశారు కేటీఆర్. వంద కోట్ల రూపాయలకు పరువు నష్టం దావా వేశారు. తనను ఎవరైనా విమర్శస్తే ఇక ఊరుకునేది లేదని?, కోర్టుకు ఈడుస్తానని, చట్టం ముందు నిలబెడుతానంటూ వరుసగా లీగల్ నోటీసులు పంపే పని పెట్టుకున్నారు కేటీఆర్. నిజానికి రాజకీయాల్లో ఇలాంటి లీగల్ నోటీసులు ఇస్తే ప్రతిగా మరిన్ని నోటీసులు ఇచ్చేందుకు ప్రత్యర్థులు రెడీగా ఉంటారు. ఎవరైనా బెదురుతారా? కామెంట్లు చేసేటప్పుడే ఇవన్నీ చూసుకోవాలని గుర్తు చేస్తున్నారు.ఇదంతా రాజకీయ అపరిపక్వతే అన్న పాయింట్ తెరపైకి వస్తోంది. పాలిటిక్స్ లోకి వచ్చి ఇన్నేళ్లయినా.. రాజకీయాలు వంటబట్టలేదా అన్న టాక్ నడుస్తోంది. పొలిటికల్ విమర్శలన్నిటికీ లీగల్ నోటీసులు ఇచ్చుకుంటూ వెళ్తే ఇక అదే పనిలో కేటీఆర్ ఉండాల్సిందే అన్న చర్చ కూడా నడుస్తోంది. ఎందుకంటే నువ్వొకటంటే.. నే రెండంటా అన్నట్లుంది ఇప్పటి రాజకీయం. పైగా రాజకీయాల్లో భాష కూడా రోజురోజుకూ దిగజారిపోతోంది. అన్ పార్లమెంటరీ పదాలు పెద్ద ఎత్తున వాడుతున్నారు. ఇలాంటి సమయంలో లీగల్ నోటీసులు పని చేస్తాయా.. అన్నది హాట్ డిబేట్ గా మారింది.లీగల్ నోటీసులతో నోరు మూయించే ప్రయత్నాలు చేస్తే ప్రత్యర్థులు సైలెంట్ గా ఉంటారని కేటీఆర్ ఆలోచన చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. కానీ ఈ కథ చాలా దూరం వెళ్తుంది. రాజకీయంగా ఎదుర్కోలేకే ఇలా లీగల్ నోటీసులు ఇస్తున్నారా అన్న ప్రశ్నలు వస్తున్నాయి. ఇప్పుడు కేంద్రమంత్రి బండి సంజయ్ కి కేటీఆర్ లీగల్ నోటీసులు పంపారు. నెక్స్ ఏం జరుగుతుంది? సింపుల్ గా కౌంటర్ నోటీసులు పంపే అవకాశం ప్రత్యర్థి నేతకూ ఉంటుంది కదా. ఇప్పుడు బండి సంజయ్ కూడా చేస్తున్నది అదే. తనను మొదట వ్యక్తిగతంగా అంటేనే తాను పర్సనల్ కౌంటర్ ఇచ్చానని కేటీఆర్ కు గుర్తు చేస్తున్నారు. నోటీసుకు నోటీసుతోనే బదులిస్తానంటున్నారు.లీగల్ నోటీసులతో భయపెట్టాలని చూస్తే ఇక్కడ భయపడే వారు ఎవరూ లేరంటున్నారు. తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదన్నారు. తనను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక లీగల్ నోటీసు ఇవ్వడం చూస్తుంటే జాలేస్తోందన్నారు. కేటీఆర్ సుద్దపూస కాదని, ఆయన బాగోతం అంతా ప్రజలకు తెలుసన్నారు కేంద్రమంత్రి. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ కేసు వ్యవహారం లో ఏం జరిగిందో, ఆ కేసులను ఏ విధంగా నీరుగార్చారో అందరికీ తెలుసు అని, ఇప్పటి వరకు మాటకు మాటతోనే బదులిచ్చానని ఇక లీగల్ నోటీసులకు నోటీసులతోనే జవాబిస్తానని కాచుకోవాలంటూ సవాల్ చేశారు. ఈ లీగల్ నోటీస్ వార్ కాస్తా ఇప్పుడు మరో లెవెల్ కు వెళ్లింది.ఎవరి పరువుకు ఎలా భంగం కలిగింది.. ఏ ఆరోపణలు చేశారు.. వాటికి ఆధారాలు ఉన్నాయా.. ఇలాంటి వాటి చుట్టూ ఇప్పుడు రాజకీయం తిరగడం ఖాయమే. మ్యాటర్ కాస్తా లీగల్ గా మారడంతో ఒకరిపై మరొకరి విమర్శలను డీకోడ్ చేసే సీన్ వస్తుంది. అయితే ఈ మొత్తం ఎపిసోడ్ లో లీగల్ నోటీసులు పంపడం ద్వారా మాజీ మంత్రి కేటీఆర్ రాజకీయంగా ఎలాంటి వ్యూహంతో వెళ్తున్నారన్నది హాట్ టాపిక్ గా మారుతోంది. జనరల్ గా చేసుకున్న విమర్శలకు నోటీసులు ఇవ్వడం అంటే రాజకీయ అపరిపక్వతేనా అన్న చర్చ కూడా జరుగుతోంది. నిజానికి ఇలాంటి నోటీసులు ఇస్తే.. ఎవరి లీగల్ పాయింట్లు వారికి ఉంటాయి. అవన్నీ బయటకు తీస్తారు. చట్టపరంగానే ఎవరి కౌంటర్ వారు ఇచ్చుకుంటారు. సో తెలంగాణలో ఎన్నికలకు ఇంకా చాలా టైం ఉంది. ఇలాగే లీగల్ నోటీసులు అంటే అప్పటిదాకా ఇంకెన్ని ఇవ్వాల్సి ఉంటుందోనన్న చర్చ జరుగుతోంది.

# డిసెంబర్ నెలలోగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాల పనులు పూర్తి చేయాలి



## జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల:జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాల పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం రోజున నూకపల్లి లో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలలో 32.36 కోట్లతో జరుగుతున్న పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రైనేజి, సెప్టిక్ ట్యాంకుల నిర్మాణం, నీటి వసతి, విద్యుత్ సౌకర్యం, రోడ్డు పనులను పరిశీలించి పనులను వేగవంతంగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నాణ్యతతో కూడిన పనులు చేయాలని, అదే విధంగా అధికారులు క్యూబింగ్ చేయాలని సూచించారు. అధిక లేబర్ ను సమకూర్చుకుని డిసెంబర్ నెల వరకు అన్ని పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్, ఈఈ పి.ఆర్. రెహమాన్, అశోక్ రెడ్డి హౌజింగ్, డిప్యూటీ ఈఈ రాజేశ్వర్, సంబంధిత అధికారులు, తహసీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

# మేజిస్ట్రేట్ హోదాలో సీపీ ఆనంద్ వార్నింగ్



వరంగల్: హైదరాబాద్ మహానగరంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ కొత్వాల్ సీపీ ఆనంద్ హెచ్చరించారు. అదనపు జిల్లా మేజిస్ట్రేట్ హోదాలో కార్యనిర్వాహక న్యాయస్థాన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హుమాయున్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో అందజేసిన సమాచారంపై సమీక్షించారు. ఇటీవల నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో చోటుచేసుకున్న రాజకీయ ప్రత్యర్థుల మధ్య జరిగిన ఉద్రిక్తతను సమీక్షించారు.నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీకి చెందిన ఎమ్మెల్యే మహ్మద్ మజీద్ హుస్సేన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహ్మద్ ఫిరోజ్ ఖాన్ మధ్య తీవ్రమైన రాజకీయ వైరం నెలకొంది. ఈ రెండు నేతల రాజకీయ వ్యత్యాసాలు మరియు అనుచరుల మధ్య విభేదాలు బయటపడ్డాయి. ఈ నేపథ్యంతో నియోజకవర్గంలో శాంతి భద్రతలు తరచూ ప్రశ్నార్థకంగా మారాయి.కొద్ది రోజుల క్రితం మహ్మద్ మజీద్ హుస్సేన్ తన అనుచరులతో కలిసి ఫిరోజ్ గాంధీ నగర్‌లో సిసి రోడ్డుకు సంబంధించిన సివిల్ పనులను పరిశీలించేందుకు వెళ్లారు. అదే సమయంలో, కాంగ్రెస్ పార్టీకి చెందిన మహ్మద్ ఫిరోజ్ ఖాన్ కూడా తన అనుచరులతో అక్కడకు చేరుకున్నారు. ఇద్దరు నాయకుల మధ్య మాటల యుద్ధం చోటుచేసుకుంది. ఇరువర్గాల అనుచరులు పరస్పర విరుద్ధంగా వ్యవహరించడం వలన ఆ ప్రాంతంలో ప్రజలలో భయాందోళనలు ఏర్పడ్డాయి, మరియు అక్కడి శాంతి భద్రతలు భంగం కలిగించాయి.ఆ ప్రాంతంలోని పరిస్థితులు తీవ్రతరమవుతుండగా, హుమాయున్ నగర్ పోలీసులు ఇరువర్గాల కార్యకర్తలను చెదరగొట్టేందుకు దాడి చేశారు. శాంతి భద్రతలను పునరుద్ధరించేందుకు పోలీసులు తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకున్నారు. ఇరువర్గాలపై చట్టప్రకారం కేసు నమోదు చేశారు.ఈ సంఘటనపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు హుమాయున్ నగర్ ఎస్‌హెచ్‌వో సమర్పించిన సమాచారాన్ని సమీక్షించారు. ఎస్‌హెచ్‌వో నివేదిక ఆధారంగా, ఇరువర్గాల మధ్య తీవ్ర రాజకీయ వైరం ఉంది. వారి తప్పుడు చర్యలు భవిష్యత్తులో శాంతికి పెద్ద ముప్పుగా మారే అవకాశం ఉందని తెలియజేశారు. ఈ సమాచారంపై విచారణ చేపట్టిన కమిషనర్ ఇరువర్గాల ప్రతినిధులను వ్యక్తిగతంగా పిలిచి వారి వాదనలు విన్నారు. ఇరువర్గాల నాయకులు వారి వాదనలు విన్న కమిషనర్, ఇలాంటి రెచ్చగొట్టే చర్యల నుండి దూరంగా ఉండాలని కఠినంగా హెచ్చరించారు.కోర్టు విచారణ అనంతరం, పోలీస్ కమిషనర్ సీపీ ఆనంద్ ఈ కేసును తదుపరి విచారణకు వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. కోర్టు ఆదేశాల ప్రకారం, ఎవరైనా వ్యక్తి లేదా సమూహం భవిష్యత్తులో శాంతి భద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉంటే, వారికి షరతులతో కూడిన బాండ్ అమలు చేయాల్సి వస్తుందని సీపీ వార్నింగ్ ఇచ్చారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించగల వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీ ఆనంద్ నిర్ణయించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు మళ్ళీ జరగకుండా ఉండటానికి ఇరువర్గాలపై నిఘా ఉంచాలని కొత్వాల్ సూచించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే..రైతు ప్రభుత్వం..

**- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నాం...**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

పెద్దపల్లి : జూలపల్లి మండలం పెద్దాపూర్, తేలుకుంట, నాగులపల్లి, చీమలపేట గ్రామాలలో అలాగే ఎలిగేడు మండల కేంద్రంలో సింగిల్ విండో మరియు ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వమని ఆరుగాలం కష్టపడి తన రెక్కల కష్టంతో ఎందరో ఆకలి తీర్చే అన్నదాతకు అన్యాయం జరవద్దని అన్నారు. రైతును కష్టపెట్టిన ఏ ప్రభుత్వం ఎక్కువ కాలం నిలబడలేదని గత పాలకుల చేతిలో రైతన్నలు చాలా నష్టపోయారని తెలిపారు. గతంలో మాదిరిగా రైతన్నలను ఇబ్బందులకు గురిచేస్తే ఎవ్వరినీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. రైతులు పండించిన పంట విషయంలో ఎలాంటి కోతలు విధించకూడదని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఎమ్మెల్యే విజయరమణ రావు గారు ఆదేశించారు. ఒకవేళ ధాన్యం కోతలు చేస్తున్నారని మా దృష్టికి వస్తే 24 గంటలకు గడవకముందే వారి బాధ్యతల నుండి తొలగించి నూతనంగా ఇతరులను చేర్చడం జరుతుందని హెచ్చరించారు. ఈ విషయంలో ఎవరి మాటా వినబోమని స్పష్టం చేశారు. రైతులు తమకు ఎలాంటి ఇబ్బందులూ వచ్చిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే ఈ సీజన్ నుండే సన్న రకం పంటకు రూ. 500 బోనస్ అందించడం జరుగుతుందని అన్నారు. రైతు తన ధాన్యం అమ్మకం జరిపిన వెంటనే రెండు లేదా మూడు రోజుల్లోనే తమ పంట డబ్బులను రైతు ఖాతాలలోని జమ చేయడానికి ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గందు సంజీవ్ మరియు సింగిల్ విండో చైర్మన్లు పుల్లూరి వేణుగోపాల్ రావు గారు,గోపు విజయ్ భాస్కర రెడ్డి గారు,ఓఖీూ ,ఏపీఎం, ఎంపివిఒ మరియు ఎలిగేడు మండల అధ్యక్షులు సమా రాజేశ్వర్ రెడ్డి గారు , సంతోష్ రావు,జూలపల్లి మండల అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్ గారు మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు మరియు మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు మరియు రైతులు, హమాలీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# జంతు గణనకు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి,: పశు మరియు ఇతర జంతువుల గణన నిర్వహణకు వచ్చే సిబ్బందికి సమగ్ర సమాచారాన్ని ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. క్యాంపు కార్యాలయం లో పశుగణన గోడ పత్రికను ఆవిష్కరించి 21వ అఖిల భారత పశు, ఇతర జంతువుల గణన కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అఖిల భారత పశుగణన ముఖ్య ఉద్దేశ్యం మేత, పాలు, పాల ఉత్పత్తుల నాణ్యతతో పాటు స్వయం ఉపాధి కోసం పాల ఉత్పత్తి సంఘాలను ప్రోత్సహించడం, పశువుల అభివృద్ధికి ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార సేకరణదారులు ప్రతి ఇంటికి వెళ్లి పశువుల సమగ్ర సమాచారం సేకరిస్తారని అన్నారు. ఈ గణన ప్రక్రియలో గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు, బాతులు, కోళ్లు, వీధి కుక్కలు మొదలగు వాటి సంఖ్య సేకరిస్తారని అన్నారు. ఈ గణన ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి దేశవ్యాప్తంగా చేపడతారని తెలిపారు. జిల్లాలో గణన సేకరణలో 56 మంది సిబ్బంది, 11 మంది సూపర్ వైజర్లు, ఒక నోడల్ అధికారి పాల్గొననున్నారని తెలిపారు. జిల్లాలోని 253 గ్రామాల్లో గణన కార్యక్రమాలు జరుగుతాయని, ఇంటింటికి వచ్చే సిబ్బందికి పశువులు ఇతర జంతువుల సమగ్ర సమాచారం అందించి తద్వారా పశుగణ రంగ అభివృద్ధిలో పథకాల రూపకల్పనకు సహకరించాలని ఆయన సూచించారు. సేకరించిన సమాచారం ఎప్పటికప్పుడు పశుగణన యాప్ లో నిక్షిప్తం చేయబడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఈ గణన కార్యక్రమం 25.10.2024 నుండి 28.2.2025 వ తేది వరకు జరగనున్నదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కుమారస్వామి, సహాయ సంచాలకులు డా గోపాలకృష్ణ మూర్తి, వెంకన్న, పశు వైద్యులు డా ప్రశాంత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ప్రజల అవసరాలు తీర్చడమే నా లక్ష్యం

**రామగుండంకు పూర్వ వైభవం తీసుకొస్తా**

**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



గోదావరిఖని : రామగుండం నియోజకవర్గ ప్రజల అవసరాలను తీర్చడమే నా లక్ష్యం అందుకే ఈ ప్రాంతానికి సబ్ రిజిస్టర్ కార్యాలయం తీసుకువచ్చానని. రామ గుండానికి పూర్వ వైభవం తీసుకొస్తానని రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. రామగుండం పట్టణం రైల్వే స్టేషన్ ఏరియా పాత ఎంపీపీ కార్యాలయ భవనంలో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు.రామగుండం కార్పొరేషన్ పల్లెలోని ప్రజలు వారి కమర్షియల్ భూములు ఇతర అవసరాల కోసం పెద్దపల్లికి వెళ్లాల్సి వచ్చేదని ఇకనుంచి ఈ కార్యాలయంలోనే ఎలాంటి శ్రమ లేకుండా వారి పనులు పూర్తవుతాయని క్రయ విక్రయ భూములకు ఈ కార్యాలయం కేంద్ర బిందువుగా ఉంటుందనిఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. రామగుండం పట్టణంలోనే నైజాం సర్కార్యం లో కార్యాలయం ఈ ప్రాంతంలో ఉండేదని తదనంతరం ఎమ్మార్వో ఎంపీడీవో కార్యలయాలు పనిచేసేయనిగత కొంతకాలంగా మండల వ్యవస్థ ఫలితంగా పాలకుర్తి మండలాలు రావడంతో ఎంపీడీవో కార్యాలయాలు మరుగున పడ్డాయని గుర్తు చేశారు. తిరిగి సబ్ రిజిస్టర్ కార్యాలయం పాత ఎంపీడీవో కార్యాలయంలో ప్రారంభించడంతో పూర్వ వైభవం సంతరించుకోబోతుందని అందుకు సంతోషంగా ఉందని ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. రామగుండంలో 800 సామర్థ్యం గల నూతన విద్యుత్ ప్లాంట్ తెస్తున్నామని సంబంధిం చిన ప్రక్రియ దగ్గర పడిందని అన్నారు. రామగుండం నియోజవర్గంలో పట్టణాలు పల్లెల్లో ప్రజలకు ప్రజల అభివృద్ధితో పాటు వారి సమస్యల పరిష్కారంలో ప్రతినిత్యం శ్రమిస్తున్నామని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించేందుకు ప్రత్యేకమైన ప్రణాళికతో పనిచేస్తున్నామని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని అన్నారు.రామగుండం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి తెలంగాణ రాష్ట్రంలోనే ముందు వరసలో ఉంచాలని ప్రయత్నిస్తున్నా మని శ్రమిస్తున్నామని అన్నారు.అయితే గతంలో రామగుండం నియోజవర్గానికి ప్రాతినిధ్యం వహించిన ప్రజాప్రతినిధులు చేసింది ఏమీ లేకపోగా కేవలం ఉనికి కోసం సోషల్ మీడియా ఇతర పద్ధతుల ద్వారా అసత్యం ప్రచారం చేస్తున్నారని వారికి రామ గుండం నియోజక వర్గ ప్రజలే సరైన జవాబు చెప్పాలనిఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ జనరల్ రిజిస్ట్రేషన్ అండ్ సాంప్స్ ఎం రవికుమార్ జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ జిల్లా రిజిస్టర్ బి ప్రవీణ్ కుమార్ రామగుండం రిజిస్టర్ తిరుపతి నాయక్ రామగుండం మేయర్ అనిల్ కుమార్ కార్పొరేటర్లు అధికారులు కాంగ్రెస్ అనుబంధసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ముదిరాజుల సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

**-మల్కాజ్ గిరి ఎంపీ ఈటల ను కోరిన జిల్లా ముదిరాజ్ యువత అధ్యక్షులు పోతరవేని క్రాంతి**



మంథని: ముదిరాజుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ను పెద్దపెల్లి జిల్లా ముదిరాజ్ యువత అధ్యక్షులు పోతరవేని క్రాంతి కుమార్ ముదిరాజ్ కోరారు. హైదరాబాద్ శామీర్ పేట్ లో ఈటెల రాజేందర్ నివాసంలో ముదిరాజ్ పెద్దపల్లి జిల్లా యువత అధ్యక్షులు పోతరవేని క్రాంతి కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. త్వరలో జరగబోయే బీసీ వర్గీకరణలో ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ-ఏ లోకి మార్చే విధంగా ముదిరాజ్ మహాసభ ఏర్పాటు చేసి ఇదివరకు చేసిన తీర్మానాన్ని ముందుకు తీసుకు వెళ్లే విధంగా చూడాలని క్రాంతి కోరారు. ముదిరాజులు ఆర్థికంగా బలోపేతం అయ్యేవిధంగా ప్రయత్నం చేయాలని ఎంపీ ఈటల రాజేందర్ ను అభ్యర్థించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఈటెల త్వరలో ముదిరాజ్ మహాసభ భారీ ఎత్తున ఏర్పాటు చేసి ఈ విషయం పైన రాష్ట్ర ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచే విధంగా కృషి చేసే రకంగా ప్రతి ఒక్క ముదిరాజ్ యువకుడిని, ముదిరాజ్ సోదర సోదరీమణులను ఏకదాటిపై తీసుకొచ్చి ముందుకు వెళ్దామని హామీ ఇవ్వడం జరిగిందని క్రాంతి తెలిపారు.

# తండ్రి టార్చర్ భరించలేక దాక్కొన్న బాలిక

నల్గొండ: తండ్రి పెట్టే బాధలు భరించలేక స్కూల్‌లోనే దాక్కుందో బాలిక. తన తండ్రి అమ్మేస్తానంటూ బెదిరిస్తున్నాడని ఇంటికి వెళ్లనంటూ మారాం చేసింది. ఇంతలో ఆ తండ్రి వచ్చి స్కూల్‌లో గొడవ చేశాడు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి బాలికను అధికారుల సంరక్షణలో ఉంచారు. హైదరాబాద్‌కు చెందిన అక్బర్ దంపతులు చాలా రోజు క్రితం చౌటుప్పల్ వచ్చి జీవిస్తున్నారు. భార్యభర్తల మధ్య మనస్పర్థలు ఉన్నాయి. భర్తతో గొడవ పడ్డ భార్య తన కుమారుడితో పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి అక్బర్ తన కుమార్తెతో కలిసి ఇంట్లో ఒంటరిగా ఉంటున్నాడు. తాగుడుకు బానిసైన అక్బర్ నిత్యం ఆమెను వేదించడం మొదలు పెట్టాడు. భార్యపై కోపం వచ్చిన ప్రతిసారి 11 ఏళ్ల కుమార్తెపై కక్ష తీర్చుకోవడం అలవాటుగా మారింది. బుధవారం కూడా బాలికను చిత్రవధ చేశాడు. కొట్టి హింసించాడు. ఎవరికైనా అమ్మేస్తానంటూ బెదిరించాడు. దీంతో బాలిక భయపడిపోయింది. చౌటుప్పల్ లోని బంగారుగడ్డలోని ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న బాలిక గురువారం స్కూల్‌కు రాలేకపోయింది. సాయంత్రానికి భయపడుతూనే స్కూల్‌కు వచ్చింది. జరిగిన విషయాన్ని స్కూల్ పిల్లలకు చెప్పింది. రోజంతా ఏం తినలేదని ఆకలిగా ఉందంటూ బోరుమంది. బాలిక పరిస్థితి గమనించిన స్నేహితులు విషయాన్ని ఉపాధ్యాయులకు చెప్పారు. వెంటనే వాళ్లు బాలికతో మాట్లాడి ధైర్యం చెప్పి అన్నం తినిపించారు. స్కూల్ విడిచిపెట్టే టైం అయింది. రోజూ తన తండ్రి కొండుతున్నాడని... అమ్మేస్తానంటూ భయపెడుతున్నాడని చెబూతూ ఏడ్చింది. ఇంతలో ఇంటికి వెళ్లిన తండ్రికి పాప కనిపించలేదు. ఫుల్‌గా మద్యం సేవించి ఉన్న అక్బర్ నేరుగా స్కూల్ వద్దకు వచ్చి గొడవపడ్డాడు. తండ్రి గొంతు విన్న బాలిక స్కూల్‌లోనే వేరే గదికి వెళ్లి దాక్కుంది. తండ్రితో వెళ్లబోనంటూ ఉపాధ్యాయులకు చెప్పేసింది. పాప భయపడుతోందని తర్వాత పంపిస్తామంటూ ఉపాధ్యాయులు చెబుతున్నా అక్బర్ వినిపించుకోలేదు.అక్బర్ చేసిన హంగమాతో ఉపాధ్యాయులు, విద్యార్థులు కూడా బెదిరిపోయారు. ఇంతలో స్థానికులు ఎంఈవో, పోలీసులకు ఫోన్ ?చసి విషయాన్ని చెప్పారు. సమాచారం అందుకున్న వచ్చిన వారు అక్బర్‌తో మాట్లాడారు. వాళ్లపై కూడా తిరగుబాటు చేశాడు అక్బర్. చివరకు బాలికను మండల రిసోర్స్ సెంటర్‌కు తరలించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడి నుంచి జిల్లా బాలసదన్‌కు తీసుకెళ్లారు. తండ్రిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కౌన్సిలింగ్ ఇస్తున్నారు.

# మూసీ నది చెంగిచియాన్ గా మారేనా?

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం మూసీ పునరుజ్జీవన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. వందల ఏండ్ల చరిత్ర ఉన్న ముచుకుందా నదికి తిరిగి ప్రాణం పోయాలని కంకణం కట్టుకుంది. మురికి కూపంగా ఉన్న మూసీని ఎలా ప్రక్షాలన చేయాలనే అంశంపై అధ్యయనం మొదలు పెట్టింది. అందులో భాగంగానే తెలంగాణ మంత్రులు, అధికారులు సౌత్ కొరియాలో పర్యటిస్తున్నారు. ఆదేశ రాజధాని సియోల్ లో ఉన్న చెంగిచియాన్ నదిని పరిశీలించారు. ఒకప్పుడు మురికి మయంగా ఉన్న ఆ నదిని, అక్కడ ప్రభుత్వం ఎన్నో అవాంతరాలు వచ్చినా, సమర్థవంతంగా పరిష్కరిస్తూ, మంచి నీటి నదిగా మార్చింది. కాలుష్య కాసారంగా ఉన్న చెంగిచియాన్ ఇప్పుడు ఎలా మారింది? సియోల్ నగరం ప్రపంచంలో 7వ స్థానానికి చేరుకోవడంలో ఈ నది ఎలాంటి పాత్ర పోషించింది? సౌత్ కొరియాకు ఆర్థిక వ్యవస్థకు ఎలా ఊతమై నిలిచింది?దక్షిణ కొరియాలో రెండో అతిపెద్ద నది చెంగిచియాన్. మొత్తం 512 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తున్నది. సియోల్ మెట్రో పరిధిలోనే 50 కిలో మీటర్లకు పైగా విస్తరించి ఉంది. చెంగిచియాన్ నదికి, మన మూవీ నదికి దగ్గరి సారూప్యత ఉంది. 1910 వరకు చెంగిచియాన్ సహజ నదిగా కొనసాగింది. ఆ తర్వాత పట్టణీకరణ విపరీతంగా పెరిగింది. 1953లో కొరియా యుద్ధం తర్వాత, గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఉపాధి కోసం సియోల్‌కు వలస వచ్చారు. వారంతా చెంగిచియాన్ వెంట తాత్కాలిక గృహాలను నిర్మించుకున్నారు. అక్కడే స్థిరపడ్డారు. సియోల్ నగరం నెమ్మదిగా విస్తరించింది. సహజ నీటి వనరులు తగ్గిపోయాయి. మంచి నీటి నది నెమ్మదికి మురికి మయంగా మారింది. కొంతకాలం తర్వాత చెంగిచియాన్ ప్రవాహమే మాయం అయ్యింది.1958 తర్వాత అక్కడి ప్రభుత్వం సియోల్ లో అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద మొత్తంలో చేపట్టింది. 20 సంవత్సరాల తర్వాత డౌన్‌టౌన్, కొత్త సిటీల మధ్య కనెక్టివిటీని పెంచేందుకు ఎలివేటెడ్ హైవేని నిర్మించింది. అదే సమయంలో పర్యావరణ అనుకూల నగరాన్నినిర్మించాలని సియోల్ మెట్రోపాలిటన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా కనుమరుగైన చెంగిచియాన్ నదికి ప్రాణం పోయాలని తీర్మానించింది. ఆ దిశగా కీలక ప్రణాళికలు సిద్ధం చేసింది.చెంగిచియాన్ పునరుజ్జీవన ప్రాజెక్టు చేపట్టిన తొలి రోజుల్లో తీవ్ర ప్రతిఘటనలు ఎదురయ్యింది. నదీ విస్తరణలో వందలాది దుకాణాలు, వేలాది ఇళ్లు కోల్పోయే పరిస్థితి వచ్చింది. స్థానిక దుకాణదారులు, ఇళ్లు నిర్మించుకున్న వారిని నుంచి నిరసన జ్వాలలు ఎగిసిపడ్డాయి. చెంగిచియాన్ ప్రాజెక్టు వ్యతిరేకంగా ఆందోళనలు వెల్లువెత్తాయి. బాధితులతో ప్రభుత్వం చర్చలు జరిపింది. దుకాణాలు కోల్పోయే వారికి, ఇళ్లు కూలిపోయే వారిని మరో చోటుకు తరలించింది. వారికి ఆర్థికంగా సాయం అందించింది. ఉపాధి కల్పించింది. నది పునరుజ్జీవనం తర్వాత వారికి నదీ పరిసరాల్లో దుకాణాల కేటాయిస్తామని హామీ ఇచ్చింది. ఆందోళనకారులు శాంతించారు. నది ప్రక్షాళనకు ఒప్పుకున్నారు.2002 నుంచి చెంగిచియాన్ ప్రాజెక్టు పనులు మొదలయ్యాయి. నగరంలో నాలుగు చోట్ల మురికి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేశారు. చెత్త నుంచి విద్యుత్ తయారు చేయడం మొదలు పెట్టారు. దశాబ్ద కాలంలో చెంగిచియాన్ మంచి నీటి నదిగా మారిపోయింది. నదికి ఇరు వైపులా షాంపింగ్ కాంప్లెక్సులు, రెస్టారెంట్లు, ఆకాశహర్మ్యాలు ఏర్పడ్డాయి. చెంగిచియాన్ మీద నిర్మించిన వంతెనలు ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయి. నగర వాసులకు ఎటు చూసినా కనువిందే! స్థానికులే కాదు, ప్రతి రోజు 50 వేల మంది విదేశీ పర్యాటకులు చెంగిచియాన్ నదిని సందర్శిస్తున్నారు. ప్రపంచంలోని గ్లోబల్ సిటీల్లో సియోల్ 7వ స్థానాన్ని సంపాదించింది. సౌత్ కొరియాకు సియోల్ ఆర్థిక చోదక శక్తిగా అవతరించింది.మూసీ నది ప్రక్షాళనకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టిన నేపథ్యంలో చెంగిచియాన్ నదిలాగే పునరుజ్జీవం చేసే అవకాశం ఉంది. ముచుకుందా చారిత్రక విలువలను పునరుద్ధరించి ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడం సాధ్యం కాని పని కాదు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మల్లన్నసాగర్ రిజర్వాయర్ నుంచి గోదావరి జలాలను తీసుకొచ్చి మురికి మూసీని మురిపించవచ్చు. మూసీని సియోల్ మోడల్ గా అభివృద్ధి చేస్తే, హైదరాబాద్ నగరానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకురావచ్చు.

# విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

జగిత్యాల: పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బీర్పూర్ మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆర్డీవో శ్రీనివాస్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలను మొత్తం సందర్శించి విద్యార్థుల స్థితిగతులను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యా ప్రమాణాలు, మౌళిక సదుపాయాల తీరును కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. క్లాస్ రూమ్ లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు అని కలెక్టర్ ఆరా తీశారు. అదే విధంగా ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని కలెక్టర్ హాజరు పట్టికను పరిశీలించారు. పాఠశాలలోని ప్రతీ విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించాలని, సర్కారు బడుల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, భావి తరాలకు అవసరమైన విద్యా బోధన చేయడం జరుగుతున్నదని తెలిపారు. 10 వ తరగతి విద్యార్థులకు వంద శాతం ఉత్తీర్ణత వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వంద శాతం ప్రగతి సాధించే విధంగా విద్యా బోధనకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, మండల విద్యాధికారి, ఎమ్మార్వో, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**